# సూర్య

దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 22 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 18





### కోటగుళ్ళు శివ కళ్యాణ మహోత్సవానికి కలెక్టర్ ఎస్పీలకు ఆహ్వానం



7 లో

# రైతన్నకు కలిసిరాని ఎర్ర బంగారం

ప్రస్తుత సీజన్ లో మిర్చి రైతులు మద్దతు ధర లేక ఆందోళన



2 లో



# పేదలకి అందని వైద్యం

- మధ్యాహ్నం వరకే విధుల్లో వైద్యులు
- స్థానికంగా వైద్యులు అందుబాటులో ఉండేది ఎప్పుడు...?
- 24గంటల వైద్యం అందేది ఎప్పుడు...?
- రాత్రి సమయంలో నర్సుల వైద్యమే దిక్కు
- ఏజెన్సీ వైద్యంపై మంత్రి సీతక్క స్పందించేనా



కన్నాయిగూడెం, ఫిబ్రవరి21(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లాలోనే చిట్టచివరి మండలం కన్నాయిగూడెం. జిల్లా కేంద్రానికి 100కిలోమీటర్ల దూరంలో ఉన్న మండలం. మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కావడంతో ప్రభుత్వ వైద్యం పైన ఆధార పడాల్సిన పరిస్థితి. మండలంలోని 11 గ్రామపంచాయతీల్లో సుమారు 20గ్రామాలకు పెద్ద దిక్కు గూర్రేవుల ప్రాథమిక ఆరోగ్య మిగతా 2లో..



2 లో

### మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడి ప్రొటెక్షన్ గ్రూప్ కమాండర్ లొంగుబాటు

# నిర్దిష్ట గడువులోగా బస్టాండ్ పనులను పూర్తి చేయండి

కుడా వైస్ చైర్మన్, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్ బస్టాండ్ నిర్మిత పనుల పరిశీలన

8 లో





# కంటాత్మకూర్ గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన గుర్తు తెలియని వాహనం

ఇద్దరు దుర్మరణం ఒకరికి తీవ్ర గాయాలు

3 లో



## మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడి ప్రొటెక్షన్ గ్రూప్ కమాండర్ లొంగుబాటు

హనుమకొండ, ఫిబ్రవరి 21 ,మేజర్ న్యూస్ సూర్య: నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీ గొత్తికొయ ఏరియా కమిటీ సభ్యురాలు, కేంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారయణ రెడ్డి ఆలియాస్ కొసా ప్రొటెక్షన్ గ్రూప్ కమాండర్ వంజెం కేషా ఆలియాస్ జిన్ని శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట లొంగిపోయింది.లొంగుబాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ ఛత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా, పామెడ్ మండలం, రాసపల్లి గ్రామానికి చెందిన వంజెం కేషా తండ్రి హిడ్మా కూడా మావోయిస్టు పార్టీలో పనిచేసేవాడు. దీనితో కేషా కూడా బాల్యంలో చైతన్య నాట్య మండలి పనిచేయడంతో మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులతో పరిచయాలు కావడంతో 2017లో పామెడ్ లోకల్ స్క్వాడ్ కమాండర్ గొట్టే కమల ద్వారా మావోయిస్టు పార్టీలో చేరిన కేషా రెండు సంవత్సరాలు పాటు పున్నెం జోగ అధ్వర్యంలో చైతన్య నాట్యమండలిలో పనిచేసింది. ఇదే సంవత్సరం కేషాను పార్టీ నాయకత్వం అబుజ్మడ్ ప్రాంతానికి బదిలీ చేసి కేంద్ర కమిటీ సభ్యుడు కడారీ సత్యనారయణ రెడ్డికి ప్రొటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా నియమించింది. 2021 సంవత్సరంలో కేంద్ర మవోయిస్టు నాయకత్వం కేషాను ఏరియా కమిటీ సభ్యురాలిగా నియమించడం జరిగింది. 2022 డిసెంబర్ వరకు ప్రొటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా పనిచేసి కేషా మరో మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడు రమేష్ను వివాహం చేసుకోని ఉత్తర బస్తర్ డివిజన్లో కొద్ది కాలం పనిచేసింది. అనంతరం 2024 ఎప్రిల్ మాసంలో తిరిగి కంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారయణ రెడ్డి ఆలియాస్ కొసా ప్రొటెక్షన్ గ్రూప్ మహిళా కమాండర్ బాధ్యతలు చేపట్టింది.

### పాల్పడిన నేరాల వివరాలు..

పార్టీలో పనిచేసిన సమయంలో కొహిలబేడా పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు పార్టీ సభ్యులతో కల్సి పోలీసులపై కాల్పులు జరపడంతో ఒక పోలీస్ అధికారి మరణించగా మరో పోలీస్ అధికారి తీవ్రంగా గాయబడిన సంఘటనతో పాటు, అబుజ్మడ్లో ప్రాంతంలో పోలీసులపై జరిపిన కాల్పుల్లో ఒక పోలీస్ అధికారి మరణించాడు. ఈ రెండు సంఘటనల్లో వనజం కేషే నిందితురాలు.

### లొంగుబాటుకు గల కారణాలు

తెలంగాణ రాష్ట ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యులకు అందిస్తున్న పునరావాస పథకాలకు అకర్షితులుకావడంతో పాటు, ప్రధానంగా తాను సురక్షితంగా లొంగుబాటు అయ్యేందుకు పూర్తి సహయ సహకారాలు అందిస్తామని వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులు ఇచ్చిన వాగ్దానంతో పాటు ప్రస్తుతం మావోయిస్టు పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత రావడం, ఆరోగ్యం కుడా సహకరించక పోవడంతో కేషా లొంగిపోయిందని తెలిపారు. పోలీసుల ఎదుట లొంగిపోయిన వంజెం కేషాపై 4లక్షల రూపాయల ప్రభుత్వరివార్డు ఉన్నట్లుగావరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

# పేదలకి అందని వైద్యం



మొదటి పేజీ తరువాయి..

కేంద్రం. ఈ ఆరోగ్య కేంద్రానికి సుమారు ప్రతిరోజు 50నుంచి 100మంది వరకు రోగులు వస్తూ ఉంటారు. ప్రజా అవసరాలు తీర్చడంలో సంబంధిత అధికారులు విఫలమయ్యారనేది ప్రజల ఆరోపణ.ఉదయం 11గంటలకు విధులకు రావడం మధ్యాహ్నం 1గంట వరకు మాత్రమే వైద్యులు విధుల్లో ఉండటంతో మండల ప్రజలు చాలా ఇబ్బందులు పడటం జరుగుతుంది. స్థానికంగా వైద్యులు ఉండటానికి వసతులు లేకపోవడంతో ఏటూరునాగారంలో ఉంటూ విధులకు గైర్హాజర్ అవుతున్నట్లు సమాచారం.సంబంధిత అధికారులకు మాత్రం విధులకు రాకున్నా కూడా వచ్చినట్లు తప్పుడు నివేదికలు పంపుతున్నట్లు వినికిడి.చుట్టపు చూపుగా విధులకు రావడం అరకొర మందులతో వైద్యం చేస్తూ, విధుల్లో ఉన్న డ్యూటీ నర్సులకు బాధ్యతలు అప్పగించి ఎవరైనా వస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఆదేశాలు ఇస్తున్నట్లు సమాచారం. ఎవరైనా రోగులు వస్తే డ్యూటీలో నర్సు ఫోన్ ద్వారా డాక్టర్ కి సమాచారం ఇస్తే ఫోన్ ద్వారానే వైద్యానికి అవసరమైన మందులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నట్లు సమాచారం.అత్యవసరమై వైద్యం కొరకు వచ్చిన రోగులను మందులు లేవు డాక్టర్ మీటింగ్ వెళ్లడం జరిగిందని 108 అంబులెన్సు ద్వారా ఏటూరునాగారం తరలిస్తున్నట్లు సమాచారం. మొన్నటికిమొన్న ద్విచక్ర వాహనం పైనుంచి కింద పడి ఆక్సిడెంట్ అయి కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వైద్యం కొరకు వస్తే కుట్లు వేయడానికి కూడా పరికరాల లేవని,టీటీ ఇంజక్షన్ కూడా లేవని ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రి కి తరలించినట్లు సమాచారం. నిన్నటి రోజు బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన బాలుడికి విష పురుగు కరిస్తే కూడా డాక్టర్ లేదని 108ద్వారా ఏటూరునాగారం పంపించినట్లు సమాచారం. మార్గమధ్యలో జరగరానిది జరిగితే బాధ్యులు ఎవరని ఆయా బాధితుల కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వైద్యులు స్థానికంగా ఉంటే 24గంటల వైద్యం దొరుకుతుందని మండల ప్రజలు కోరుకుంటున్నారు.మండల పరిధిలో



కుటుంబ కలహాలతో మరియు అప్పుల బాధతో పురుగుల మందు త్రాగిన బాధితులకు కనీసం ప్రాథమిక వైద్యం చేయడానికి కూడా సరియైన వసతులు లేక చాలా మంది మరణించిన సంఘటనలు ఉన్నాయి.మండల పరిధిలోని 20గ్రామాల్లో అర్ధరాత్రి ఏ వ్యాధి వచ్చినా కూడా కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాల్సిందే.కానీ అక్కడ వైద్యులు అందుబాటులో ఉండకపోవడంతో డ్యూటీ నర్సు ఇచ్చే మందుల పైన ఆధారపడాల్సిన పరిస్థితి కన్నాయిగూడెంలో ఉంది. ములుగు నియోజకవర్గంలోని ఏజెన్సీ మండలం కన్నాయిగూడెం పైన మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజావైద్యాన్ని గాడిలో పెట్టి పేద ప్రజలకు 24గంటలు అందించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# రైతన్నకు కలిసిరాని ఎర్ర బంగారం



### ప్రస్తుత సీజన్ లో మిర్చి రైతులు మద్దతు ధర లేక ఆందోళన

వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 21 సూర్యా మేజర్ న్యూస్: వెంకటాపురం మండలంలో ప్రస్తుత సీజన్ లో మిర్చి రైతులు మద్దతు ధర లేక ఆందోళనకు గురవుతున్నారు. గత సంవత్సరం మిర్చి రికార్డు స్థాయిలో ధరలు నమోదు కావడంతో ఈ సీజన్ లో రైతులు అత్యధికంగా మిర్చి సాగు వైపు మొగ్గు చూపారు. దీంతో మిర్చి రైతులు మద్దతు ధరపై ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ అడియాశలయ్యాయి. గత సంవత్సరం మిర్చి ధర క్వింటాలుకు గరిష్టంగా రూ.35వేలు పలకడంతో రైతన్నలు ఈ సంవత్సరం కూడా తమకు కలిసి వస్తుందేమో అని ఆశతో మిర్చి సాగు చేసినప్పటికీ రైతులు ఆశించినంతగా మద్దతు ధర దక్కకపోగా మిర్చి దిగుబడి సైతం గత సంవత్సరం కంటే 50 శాతానికి పైగా పడిపోయింది. దీంతో రైతులు పెట్టిన పెట్టుబడి చేతికి అందే పరిస్థితి లేదని ఆందోళనకు గురవుతున్నారు. ఓ వైపు మిర్చి ఎగుమతి పై నిబంధనలు ఉండటంతో మిర్చి ధర అమాంతం పడిపోయింది. ప్రస్తుత సీజన్లో కూలీలు ధరలు కూడా పెరగడంతో పెట్టుబడి అధికమవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పడిపోయిన మిర్చి ధర.

ఈ సీజన్ లో రైతు కళ్లం దగ్గర మిర్చి అమ్ముకునే సమయానికి తాజాగా క్వింటాలుకు రూ.10వేలకు పడిపోవడంతో కౌలు రైతుకు అప్పులే మిగిలే పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా స్థానికంగా మార్కెట్ సదుపాయం లేకపోవడంతో మధ్య వ్యాపారులకు అమ్ముకోవాల్సి వస్తుంది. దీంతో మార్కెట్లో ఉన్న ధర కంటే తక్కువ ధరకు వ్యాపారులు కొనడంతో రైతు ధర అమాంతం తగ్గిపోతుంది. మిర్చి సాగుకు ఎకరానికి రూ.1.50లక్షల నుంచి రూ.2 లక్షల వరకు అవుతుందని దిగుబడి మాత్రం ఎకరానికి 10 నుండి 15 క్వింటాళ్ల లోపు దిగుబడి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధర అమాంతం పడిపోవడంతో కౌలు రైతుకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ కూలీల ధరలు పెరుగుతుండడంతో అదనపు ఖర్చులు అవుతున్నాయని రైతులు వాపోతున్నారు. ఐదు ఎకరాల మిర్చి పంట సాగు చేసే రైతు సుమారు రూ.10 లక్షల వరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తుందని దిగుబడి తగ్గిపోవడంతో పెద్ద ఎత్తున నష్టం వచ్చే ప్రమాదం ఉందని మార్కెట్లో ధర రాకపోవడంతో నష్టాల బారిన పడుతున్నామని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

### వెంకటాపురం మండలం లో వేల ఎకరాల్లో మిర్చి సాగు.

ప్రస్తుత సీజన్ లో వెంకటాపురం మండలంలో వేల ఎకరాల్లో మిర్చి సాగు చేసినట్లుగా వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. కాగా గత సంవత్సరం కంటే సుమారు వెయ్యి ఎకరాల్లో అదనపు సాగు చేసినట్లుగా అధికారులు తెలుపుతున్నారు. గత సంవత్సరం ఉన్నత ధరలను బేరేజ్ వేసుకుని రైతులు ప్రస్తుత సీజన్ లో మిర్చి సాగుకు ముందుకు వచ్చారు. అంతేకాకుండా గత సంవత్సరంలో ఎకరాకు 20 నుండి 25 క్వింటాళ్ల మిర్చి దిగుబడి రాగా ప్రస్తుత సీజన్ లో సగానికి పైగా పడిపోయింది. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో దిగుబడి తగ్గిందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేయాలి

### ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య



తొర్రూర్ ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) : ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలని తొర్రూర్ ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు. శుక్రవారంమండల ప్రాథమిక పాఠశాల నాంచారి మడూరు జయంతి కాలనీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. అనంతరం పాఠశాల విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని,విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని తెలిపారు. అనంతరం, పాఠశాలలోని విద్యార్థులను వారి సామర్థ్యాల విద్యార్థులను అడిగి తెలుసుకు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా ఒక పాఠ్యాంశాన్ని బోధించి ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాంచారి మడూరు జయంతి కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్,సిఆర్పి డి వీణ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన చల్లా ధర్మారెడ్డి



గీసుగొండ ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం గీసుగొండ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు పసుల రాజేందర్ తల్లి శశిరేఖ మృతిచెందగా ఆమె పార్థివదేహాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.అనంతరం ఆమె మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో కలిగే అనర్థాలపై

# విస్తృత అవగాహన కల్పించాలి



### - జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ములుగు రూరల్, ఫిబ్రవరి 21 ( మేజర్ న్యూస్ సూర్య) : జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలుచేయాలని, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతీ వారం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మాదకద్రవ్యాల నిషేధం(నార్కోటిక్ డ్రగ్స్) పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేశారా? లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. యాంటీ డ్రగ్ కమిటీల ద్వారా మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. టాసస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు డ్రగ్స్ పై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టాలని, కేవలం పోలీసు శాఖ మాత్రమే కాకుండా ఆబ్కారీ శాఖ అధికారులు కూడా మాదకద్రవ్యాల నిషేధంపై కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఇంటర్ ఎడ్యుకేషన్ అధికారి నేతత్వంలోనూ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లా వైద్యశాఖ అధికారులు సైతం ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల నెలవారి సమావేశాలలో డ్రగ్స్ నిషేధం గురించి తెలిపి క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డిసిఆర్బీ డీఎస్పీ కిషోర్ కుమార్, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

### - ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పొరపాట్లకు తావివ్వొద్దు

### కలెక్టర్ దివాకర

వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఈ నెల 27న చేపట్టనున్న నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్ లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధుల్లో పాల్గొననున్న పీఓ,ఏపీఓ, సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పీఓలు, ఏపీఓలు శిక్షణ తరగతులను ఆకళింపు చేసుకోవాలని, ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలన్నారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నాయని, ఓపికగా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి టోకెన్ నెంబర్లు అందించి ఓటింగ్ జరిపించాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ హమీద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, తహసిల్దార్ విజయ భాస్కర్, పర్యవేక్షకులు సలీమ్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కంటాత్మకూర్ గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం

### ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన గుర్తు తెలియని వాహనం

### ఇద్దరు దుర్మరణం ఒకరికి తీవ్ర గాయాలు

నడికుడ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలం కంటాత్మకూర్ గ్రామంలో గురువారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది .గుర్తుతెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో





అక్కడికక్కడే ఒకరు మృతి చెందగా ఇద్దరు వ్యక్తులను ఎంజిఎంకు తరలిస్తుండగా ఒకరు మృతి చందగా మరొకరు చికిత్స పొందుతున్నారు. పోలీసుల కథనం, మృతుల తండ్రి కథనం ప్రకారం పూర్తి వివరాల్లోకి వెళితే భూపాలపల్లి నాచారం గ్రామానికి చెందిన ఉప్పుల చంద్రం కుమారులు ఇద్దరు హన్మకొండలో పెద్ద కుమారుడు ఉప్పుల రాజకుమార్ ( 25) ప్రైవేట్ ఉద్యోగం చేసుకునేవాడు. చిన్న కుమారుడు ఉప్పుల శంకర్ ( 22 )ఐటిఐ సెకండియర్ చదువుతూ హనుమకొండలో వేరువేరుగా నివాసం ఉండేవారు .



గురువారం రాత్రి 11 గంటలకు ఇద్దరు అన్నదమ్ములు తన స్నేహితుడైన గంగారం గ్రామానికి చెందిన బండారి శివకుమార్ తో కలిసి టీఎస్ 03 ఈ యు 72 85 నెంబర్ గల బుల్లెట్ బండిపై వారి స్వగ్రామానికి బయలుదేరగా తెల్లవారుజామున 1;30 నిమిషాలకు నడికుడ మండలం కంటత్మకూరు గ్రామంలోని హనుమాన్ టెంపుల్ వద్ద గుర్తుతెలియని వాహనం బుల్లెట్ వాహనాన్ని ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఉప్పుల రాజకుమార్ మృతి చెందగా ఉప్పుల శంకర్, బండారి శివకుమార్ లను 108 వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో శంకర్ మృతి చెందా రు. శివకుమార్ ప్రాణాపాస్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందడం జరుగుతుందని తెలిపారు . దామెర సీఐ రంజిత్ రావు ఎస్సై కొంక అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టండి







### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### వర్ధన్నపేట ఎస్సారెస్పీ ప్రధాన కాలువను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్


వర్ధన్నపేట .ఫిబ్రవరి 21(మేజర్ న్యూస్ సూర్య);సాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపటట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు వర్ధన్నపేట మండలంలోని వర్ధన్నపేట ఎస్సారెస్పీ ప్రధాన కాలువను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో నీటి లభ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సారెస్పీ ప్రధాన కాలువ ద్వారా వర్ధన్నపేట, రాయపర్తి మండలాల్లోని రావూరు, ధూప తండా, కల్లెడ పర్వతగిరి తదితర తదితర గ్రామాలలోనినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకొంటూ రైతుల పంటలు నీటి సరఫరా చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఇరిగేషన్ ఇంజనీర్ శంకర్ చౌహాన్ డి ఈలు కిరణ్ కుమార్, ఎన్ రాజు ఏఈలు తదితరులు ఉన్నారు.



# ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి21, మేజర్ న్యూస్ (సూర్య ): జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారీ తో కలిసి ఇంటర్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీసు,రవాణా, వైద్య ఆరోగ్యం,విద్యుత్,పోస్టల్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 నుండి ప్రారంభమయ్యే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 20 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి 12 వరకు పరిక్షలు జరుగుతాయని, జిల్లాలో 9,302 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. వీరిలో మొదటి సంవత్సరం విద్యార్థులు 4,392, రెండవ సంవత్సరం విద్యార్థులు 4,910 మంది ఉన్నారన్నారు .పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించేందు కు చీఫ్ సూపరిడెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి కఠినమైన ని ఘా పెట్టాలని తెలిపారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటి ష్టమైన భద్రత ఏర్పాటు చేసి,ఇందుకోసం కస్టోడియన్ మరియు డిపార్ట్మెంటల్ అధి కారులను నియమించాలని ఆదేశించారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల ని ఆదేశిస్తూ, పరీక్షా కేంద్రా ల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉన్నందున జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు సెల్ఫోన్ తీసుకురావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు.



విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తగిన మందులతో మెడికల్ ఆఫీసర్,ఆశాలను అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను సూచించారు. పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఎస్పీ తిరుపతి రావు, మహబూబాబాద్, తొర్రూరు ఆర్.డి.ఓలు కృష్ణవేణి, గణేష్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్. మదార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.మురళీధర్, ఆర్.టి.సి అధికారి జి. శ్రీనివాస్, విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డిమహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ ఎన్. రవీందర్, పోస్టల్ అధికారి ప్రభాకర్ ఎన్.పి.డి.సి.ఎల్ అధికారులు, సి.సెక్షన్ సూపరింటెండెంట్ వినోద్, తదితరులు పాల్గొన్నారు.





# రైతులకు ఇబ్బందులు లేకుండా క్రాప్ లోన్ ఇవ్వాలి

### రైతులకు సకాలంలో పంట రుణాలు అందించండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి21 మేజర్ న్యూస్ (సూర్య) : రైతులకు ఎలాం టి ఇబ్బందులు లేకుండా సకాలంలో క్రాప్ లోన్ ఇవ్వాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం ఆర్ఓఎఫ్ ఆర్ పట్టా భూములకి క్రాప్ లోన్ పై బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,డి టి డబ్ల్యూ ఓ సౌజన్య,లీడ్ బ్యాంకు అధికారి రాజు పాల్గొని జిల్లాలో ఆర్ఓఎఫ్ పట్టాలు కలిగిన రైతుకు క్రాఫ్ లోను మంజూరీలో రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించి జిల్లా కలెక్టర్ శుక్రవారం బ్యాంకర్స్ తో మీటింగ్ ఏర్పాటు చేశారు.ఈ మీటింగ్ లో బ్యాంక్ అధికారుల రూల్స్ అనుసరించి వారికి నివేదికలు సమర్పించాలని డిటిడిఓను ఆదేశిస్తూ రైతులకు క్రాప్ లోను పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమయానికి క్రాప్ లోను అందించేందుకు ప్రణాళికలు తయారు చేసి బ్యాంకర్స్ కు పంపించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఖచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి



**ఆస్పత్రి సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యసేవలను అందించాలి**

**విద్యార్థులందరూ 10 జీపీఏ సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి**

**ఇనుగుర్తి మండలంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మిక తనిఖీలు**



ఇనుగుర్తి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. తనిఖీ లో భాగంగా మొదట ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును పరిశీలించి ప్రజలకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సూచనలు అందించారు. ప్రాథమిక పరీక్ష, ల్యాబ్ ను పరిశీలించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు.ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉండాలని అన్నారు. అనంతరం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలకు వెళ్లి హాస్టళ్ళలోని నిత్యావసర సరకులను, స్టోర్ రూం ను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన,పరిశుభ్రమైన ఆహారాన్ని అందజేయాలని అధికారులకు తెలిపారు.నిత్యావసర సరకుల సామాగ్రిని పంపిణీ చేసే ఏజెన్సీ వారు నాణ్యమైన వస్తువులను మాత్రమే సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు ఖచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని అన్నారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా వచ్చే బోర్డు పరీక్షల దృష్ట్యా, విద్యార్థులందరూ 10 జీపీఏ సాధించేందుకు ఉపాధ్యాయులు సమగ్ర వ్యూహాన్ని అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. తరచుగా ప్రాక్టీస్ టెస్టులు నిర్వహించాలని, ఒక్కొక్క విద్యార్థి పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. తరగతి గదులు, మరుగుదొడ్లు పరిశీలించి, చుట్టూ పరిసరాల పరిశుభ్రత మెరుగుదల కోసం పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి డిప్యూటీ తాహశీల్దార్ తోట శ్రీనాథ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహారావు,రికార్డ్ అసిస్టెంట్ పసునూరి ఐలయ్య,మెడికల్ సిబ్బంది మరియు తదితరులు ఉన్నారు.





# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ , ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ సూర్య: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధికారులను ఆదేశించారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కన్ఫరెన్స్ హాలులో మార్చి 5వ తేదీ నుండి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖలతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ, పాఠశాల విద్య, పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, పోస్టల్, ఆర్టీసీ, ఎన్పీడీసీఎల్, తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టనున్న వివిధ అంశాలను కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ మార్చి 5వ తేదీ నుండి





ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ఎక్కడా కూడా ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. హనుమకొండ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షల నిర్వహణకు మొత్తం 55 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 39980 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను రాయనున్నారని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సంబంధిత తేదీలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటాయన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, తగిన పోలీస్ బందోబస్తు ఉండాలన్నారు. పరీక్ష ప్రశ్న పత్రాలు పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్లడం, పరీక్ష అనంతరం జవాబు పత్రాలను పోస్ట్ ఆఫీస్ కు తీసుకెళ్లడం వరకు పరీక్ష అధికారులు పోలీస్ భద్రత మధ్యనే చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలు ఉన్న ప్రాంతంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వారికి వైద్యసేవలను అందించే విధంగా ఏఎన్ఎంలు, ఆశాలు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష తేదీలలో విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ అధికారులు తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షల తేదీలలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని ఆ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, డీఈవో వాసంతి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఏసీపీ దేవేందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచండి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతి పై సమీక్ష**



వరంగల్ టౌన్ ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ సూర్య: ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో టౌన్ ప్లానింగ్ అధికారులు జూనియర్ అసిస్టెంట్ లతో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పురోగతి పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి కమిషనర్ హాజరై సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ టి పి ఎస్ ల వారీగా ఇప్పటి వరకూ పూర్తి చేసిన దరఖాస్తుల పురోగతిని అడిగి తెలుసుకొని నిర్వహణ తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. కొత్తగా నియమకమైన 30 మంది జూనియర్ అసిస్టెంట్ లను ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన కోసం టి పి ఎస్ కు ఇద్దరిని కేటాయించడం జరిగిందని ప్రతి టి పి ఎస్ క్షేత్ర స్థాయి లో వారికి దరఖాస్తుల నమోదు పై యాప్ ద్వారా శిక్షణ ఇచ్చిన నేపథ్యం లో ప్రతి రోజూ టి పి ఎస్ ఇద్దరు జూనియర్ అసిస్టెంట్ ప్రతి ఒక్కరు 20 దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. రోజువారీ పురోగతిని ఏసీపీ లు పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసీపీలు ఖలీల్, శ్రీనివాసరెడ్డి, రజిత, ఏర్సాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కష్టపడి చదివితే

# ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదవచ్చు



**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**వరంగల్ ఎన్ఐటి విద్యాసంస్థను సందర్శించిన పీఎంశ్రీ విద్యార్థులు**

హనుమకొండ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని చదివినట్లయితే దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదివే అవకాశం లభిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం వరంగల్ ఎన్ఐటిని పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాఠశాల జంటీకరణ(ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్) లో భాగంగా సందర్శించారు. ప్రతిష్టాత్మక జాతీయ విద్యా సంస్థ అయిన వరంగల్ ఎన్ఐటి లోని సాంకేతిక, సాంకేతికేతర విభాగాలు, వివిధ ప్రాజెక్టులను పీఎం శ్రీ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు సందర్శించి వివరాలను ఎన్ఐటి ప్రొఫెసర్లతో పాటు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఐటి లోని ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో 9, 10, ఇంటర్మీడియట్ విద్య అనేది జీవితంలో ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. మూడు సంవత్సరాలు కష్టపడి చదివినట్లయితే ఎన్ఐటి లాంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో చదువొచ్చన్నారు. ఆ మూడు సంవత్సరాల పాటు కష్టపడి చదివినట్లయితే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుతారని పేర్కొన్నారు. వరంగల్ ఎన్ఐటి లాంటి విద్యాసంస్థల్లో చదవాలని ఉంటే జేఈఈ మెయిన్స్ రాయాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని ఇంజనీరింగ్ ,మెడిసిన్ విద్యలో అభ్యసించేందుకు జేఈఈ, నీట్ లో మెరుగైన ర్యాంకులను సాధించాలన్నారు. దేశంలో అనేక ప్రతిష్టాత్మక ప్రభుత్వ ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటి విద్యాసంస్థలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు బాగా చదివి వాటిల్లో సీట్లు సాధించాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న విద్యార్థులకు పట్టణాలలోని విద్యా సంస్థలకు చెందిన విద్యార్థుల మాదిరిగా వారి భావి జీవితాన్ని రూపుదిద్దుకుంటారనే ఉద్దేశంతో పీఎం శ్రీ లో భాగంగా వరంగల్ ఎన్ఐటి ని సందర్శించే



విధంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని దానిని చేరుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎంతగానో వెచ్చిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులకు ఎన్ఐటిని సందర్శించేలా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకున్నారని పేర్కొన్నారు. అంతకుముందు వరంగల్ ఎన్ఐటీని సందర్శించి ఏం తెలుసుకున్నారని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అందుకు విద్యార్థులు స్పందిస్తూ ఎన్ఐటి విద్యాసంస్థల సందర్శించడం ద్వారా సాంకేతిక, విజ్ఞాన విషయాలను తెలుసుకున్నట్లు చెప్పారు. ఈ విద్యా సంస్థను సందర్శించడం ద్వారా భవిష్యత్తులో తాము కూడా ఇలాంటి విద్యాసంస్థలో చేరడానికి స్ఫూర్తిని కలిగించిందన్నారు. విద్యాసంస్థల్లో చదివేందుకు తాము తప్పకుండా కష్టపడి చదువుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వరంగల్ ఎన్ఐటి స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాసాచార్య, నెహ్రూ యువ కేంద్ర జిల్లా కోఆర్డినేటర్ అన్వేష్, విద్యాశాఖ అధికారులతో పాటు సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు రూరల్, ఫిబ్రవరి 21 ,మేజర్ న్యూస్ సూర్య: ములుగు మండలం జాకారం లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాల బాలుర వసతి గృహాన్ని శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహం లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని రికార్డులు పరిశీలించారు.విద్యార్థులకు వండిన భోజనాన్ని



పరిశీలించారు. టీచర్స్, మెస్ కమిటీతో భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. రోజూ వారీగా భోజనాన్ని ఎవరెవరు రుచి చూస్తున్నారని అడిగారు. అలాగే బియ్యం బస్తాలలో ఉన్న బియ్యాన్ని చూసి, బియ్యం స్టాక్ రిజిస్టర్ ను చెక్ చేశారు. బియ్యాన్ని ఎప్పుడెప్పుడు శుభ్రం చేస్తున్నారని వంట ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నించారు. ఏ రోజుకారోజు బియ్యాన్ని శుభ్రం చేస్తామని వారు తెలిపారు. బియ్యంలో పురుగులేమీ రావడం లేదు కదా అని ఆరా తీశారు. రావడం లేదని నిర్వహకులు తెలిపారు. అలాగే నిల్వ ఉంచిన కూరగాయలను కలెక్టర్ పరిశీలించారు. తర్వాత విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. భోజనం చేస్తూ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్నా, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తూన్నారా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. అంతకముందు విద్యార్థుల స్టడీ అవర్ ను పరిశీలించారు. పదో తరగతి పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు చెబుతూనే.. జీవిత లక్ష్యం ఏమిటని కుశల ప్రశ్నలను సంధించి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి వత్తిడి




లేకుండా చదవాలని సూచించారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. పది ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అని, భవిష్యత్ లక్ష్య సాధనకు దిక్సూచి అని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# కోటగుళ్ళు శివ కళ్యాణ మహోత్సవానికి

# కలెక్టర్ ఎస్పీలకు ఆహ్వానం



గణపురం రూరల్, ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ సూర్య : కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 26 నుండి 28 వరకు నిర్వహించనున్న శివ కళ్యాణ మహోత్సవానికి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ కు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె ను క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు, భూపాలపల్లి చిట్యాల సీఐ లు దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, దగ్గు మల్లేష్ లను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలతో సత్కరించి ఆలయ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళు ఆలయ పోషకులు డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ కొటగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## తెలుగు భాష అంతరించిపోయే ప్రమాదం ఉంది

### మనమంతా తెలుగు భాషను కాపాడుకోవాలి

### ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ

కమలాపూర్ ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ సూర్య : దేశంలో తెలుగు భాష అంతరించిపోయే ప్రమాదం ఉందని గూడూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగు భాష రాను రాను అంతరించిపోయే ప్రమాదం ఉన్నందున తల్లి భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలుగు భాష పండితులు భాష ఉపాధ్యాయులు సాహిత్య పరులు భాష అభిమానులు భారీ ఎత్తున తెలుగు వెలుగు అనే కార్యక్రమాలు అన్ని పాఠశాలల్లో నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పాటలు, నృత్యం వ్యాసరచన ఉపన్యాసం తదితర పోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి సంధ్యారాణి, నరసింహ చారి,అనిల్, శ్రీ కృష్ణ, కుమార్ నాయుడు, తెలుగు భాష ఉపాధ్యాయులు శ్రీ రామచంద్ర మూర్తి,జయ,లలిత, నాగుల బిక్షపతి, భాస్కర్, మాధురి పాఠశాల సహాయకులు సిద్ధార్థ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

హనుమకొండ, ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ సూర్య: పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరా బాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై 24 జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయ కుండా గట్టి నిఘా పెట్టాలని ఆయన సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేయాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో



ఎప్పటికప్పుడు దాడుల నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని అధికారులకు తెలిపారు. టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మేర సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని, పోలింగ్ కేంద్రాలకు సంబంధిత అధికారులు వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు తనిఖీ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు లేదా నిరంతరాయంగా వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్




కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన మేర పోలింగ్ సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బాక్స్ అాదేవిధంగా చూడాలని, వీటి తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు అందించాలని ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని , ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తీసుకొని రావాలని, పోలీస్



భద్రతతో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అందుకు సంబంధించిన ప్రాథమిక సౌకర్యాలు కల్పనలో భాగంగా త్రాగునీరు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, శాంతిభద్రతల పరిరక్షణ గాను పోలీస్ శాఖచే తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సిబ్బందికి పాసులు జారీ చేయడం జరిగిందని, రెండు దఫాలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి పోలింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మరొకమారు ప్రాథమిక సౌకర్యాల మరియు పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఏర్పాట్లను సిబ్బందిచే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా పోలింగ్ బాక్స్ తరలించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి చెరువు మట్టిని ఇటుక బట్టీల యజమానులు

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ , ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ సూర్య: భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని ఇటుక బట్టీల యజమానులు ఇటుకల తయారీకి, పొలాలను సారవంతం చేసుకునేందుకు రైతులు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య తెలిపారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భద్రకాళి చెరువు పూడికతీత మట్టి తరలింపు, తదితర అంశాలపై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. చెరువు పూడిక తీత ఎంతవరకు వచ్చింది, రోజుకు ఎంత తరలిస్తున్నారు, మట్టి నాణ్యత, ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అనే వివరాలను సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్ మాట్లాడుతూ భద్రకాళీ చెరువు పూడికతీత మట్టిలో ఇప్పటి వరకు నాలుగు లక్షల 60 వేల క్యూబిక్ మీటర్లను తీసుకెళ్లేందుకు దరఖాస్తులు తీసుకెళ్లారని అధికారులు తెలిపారు. ఈనెల 28వ తేదీ వరకు గడువు ఉన్నందున మరిన్ని దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని తరలించేందుకు రూట్ సర్వేను రేపటికల్లా పూర్తి చేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్నవారు త్వరితగతిన మట్టి తీసుకువెళ్లేలా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెరువు పూడికతీత మట్టి తరలించే, మట్టి తీసుకువెళ్లేందుకు వచ్చే వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అప్రోచ్ రోడ్డు ఉండాలన్నారు. వాహనాల రాకపోకలకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని



పేర్కొన్నారు. ప్రమాదాలు చోటు చేసుకోకుండా అధికారులు తగిన ఏర్పాట్లను చేయాలన్నారు. మట్టి తరలింపునకు మూడు షిఫ్టులలో పూడికతీత మట్టిని తరలించాలన్నారు. మట్టి తరలింపు సందర్భంగా చెక్ పోస్టును ఏర్పాటు చేసి అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇటుకల తయారీకి, , రైతులు కూడా చెరువు మట్టిని వినియోగించుకోవచ్చునని అన్నారు. చెరువు మట్టి కావాలనుకునే రైతులు, ఇటుక బట్టీల యజమానులు ఇరిగేషన్ అధికారులను సంప్రదించాలన్నారు. సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా పివో అజిత్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, హనుమకొండ తహసిల్దార్ శ్రీపాల్ రెడ్డి, సీఐ సీతా రెడ్డి, మున్సిపల్ డీఈ సంతోష్, మైనింగ్, రవాణా, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.



## నిర్దిష్ట గడువు లోగా బస్టాండ్ పనులను పూర్తి చేయండి

### కుడా వైస్ చైర్మన్, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### వరంగల్ బస్టాండ్ నిర్మిత పనుల పరిశీలన



వరంగల్ టౌన్, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ సూర్య: నిర్దిష్ట గడువు లోగా బస్టాండ్ పనులను పూర్తి చేయాలని కుడా వైస్ చైర్మన్ ,బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ బస్టాండ్ నిర్మిత పనులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఫౌండేషన్ టు సెల్లార్ పనులతో పాటు ఎర్త్ వర్క్ ఎక్సవేషన్ పనులు కొనసాగుతున్నాయని నిర్మాణానికి సూచించిన గడువు లోగా పనులను పూర్తి చేయాలని ఈ సందర్భం గా అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే గ్రామ పంచాయితీ,ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

### ఆదర్శ ఎన్నికల నియమావళికి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

### నోడల్ అధికారులు, స్టేజ్-1, 2 రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్

జనగామ అర్బన్, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ సూర్య: రాబోయే గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు గాను అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ప్రజాపరిషత్ , పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అధ్యక్షతన రాబోయే గ్రామ పంచాయితీ,




ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్లు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్, కౌంటింగ్ విధులపై నోడల్ అధికారులు, స్టేజ్-1 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్ లతో ముందస్తు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రానున్న గ్రామ పంచాయతీ,ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం మొదలుకొని, ఓట్ల లెక్కింపు ప్రక్రియ వరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో అన్ని రకాల ఫార్మ్ లను జాగ్రత్తగా పూరించాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు.ఓటర్లు తమ వెంట ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏదేని ఒక గుర్తింపు కార్డును తీసుకురావాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఓటరు వెంట తెచ్చుకున్న గుర్తింపు కార్డులోని చివరి నాలుగు అంకెలను సంబంధిత ఫార్మ్ లో నమోదు చేయాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు.ఎన్నికల నియమనిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన కరదీపిక (హ్యాండ్ బుక్)ను చదువుకొని, సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు.ఎటువంటిసందేహాలున్నా మండలాల వారీగా నియమించిన మాస్టర్ ట్రైనర్ లను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. సమయపాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని, ఎలాంటి ఆక్షేపణలకు తావులేకుండా పూర్తి



పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొత్తం 2543 పోలింగ్ కేంద్రాలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి మొత్తం పోలింగ్ కేంద్రాలు 783 ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి స్టేజ్-1 ఆర్ఓలు 75మంది, ఏఆర్ఓలు 150 మంది, స్టేజ్-2 ఆర్ఓలు 75 మంది, ఏఆర్ఓలు 150 మంది, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఆర్ఓలు 13 మంది, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఆర్ఓలు 55 ఏఆర్ఓలు 55గా ఎంపీడీవోలు, ఎంపీఓలు శిక్షణకు హాజరయ్యారు. అంతకుముందు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల విధుల నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జెడ్పీ సీఈఓ మాధురీ షా, డిప్యూటీ జెడ్పీ సీఈఓ సరిత, డిపిఓ స్వరూప, నోడల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్ లు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# మహాశివరాత్రి వేడుకలు

### మహాశివరాత్రి సమ్మేళనం పోస్టర్ విడుదల చేసిన ఏనుగులరాకేష్ రెడ్డి

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి21 మేజర్ న్యూస్ (సూర్య): ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హన్మకొండ లోని హయగ్రీవాచారి గ్రౌండ్స్ లో ఈ నెల 26 నిర్వహించనున్న మహా శివరాత్రి సాంస్కృతిక సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం వరంగల్ లోని గ్రాండ్ గాయత్రి హోటల్ లో ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి, ఎస్ఐటీ ప్రొఫెసర్ పాండు రంగారావు, ప్రముఖ జర్నలిస్టు పల్లె రాములు తో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లా సాంస్కృతిక సాంప్రదాయాలకు పుట్టి నిళ్ళు ని అన్నారు.మన ప్రాంత విశిష్ఠత ప్రతి ఒక్కరు తెలుసుకోవా లని అన్నారు. ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా శివరాత్రి కళా వైభవాన్ని అత్యంత వైభవోపేతంగా మహా శివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.అందులో భాగంగానే వివిధ రంగాల్లో ప్రతిభ కనపర్చిన, సేవలందించిన ప్రతిభావంతులకు,మన వరంగల్ వైభవాన్ని ఈ ఏడాది కూడా కాకతీయ పురస్కారం ప్రధానం చేసి, సత్కరించుకోవడం జరుగుతుందన్నారు.

### మహాశివరాత్రి వేడుకలకు ప్రముఖులు

మహాశివరాత్రి వేడుకలకు చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్, ఇస్కాన్ స్వామి జీ ప్రణవానంద దాస్, జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు లచే ప్రవచనాలు ఏర్పాటు చేసినట్లు రాకేష్ రెడ్డి తెలిపారు.చిందు యక్షగాన కళాకారులు పద్మ శ్రీ గడ్డం సమ్మయ్య, ప్రముఖ గేయ రచయిత, కవి. దేశపతి శ్రీనివాస్. అనంత శ్రీ రాం లచే తెలంగాణ సాంస్కృతిక కళా వైభవం, జానపద గీతాలు ఉంటాయన్నారు.అలాగే జాగరణలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు,దేశభక్తి గీతాలు, నృత్యాలు, పేరణి శివతాండవం, సహస్ర లింగార్చన,సప్త హారతి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమాన్ని ప్రజలు తమ ఇంటి కార్యక్రమంగా భావించి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.గత ఏడాది లాగే ఏడాది కూడా పెద్దయెత్తున తరలివచ్చి జాగరణలో పాల్గొని మహా శివరాత్రి పర్వదిన వైభవాన్ని ఆస్వాదించాలని రాకేష్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ అభిషేక్,జాయింట్ కో-ఆర్డినేటర్ దీపక్, కార్పొరేటర్ రవి నాయక్, వద్దిరాజు విక్రమ్,పుష్ప, డాక్టర్ కొమురన్న, బోడ విజయ్, కొడారి రవి. శానబోయిన రాజ్ కుమార్, నరేష్, కృష్ణమూర్తి, కంది యాదగిరి, రాజు పోశాలు, యశ్వంత్, శివ, రోహిత్, సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ ఆఫీసర్ పై కలెక్టర్ ఫైర్



ఇనుగుర్తి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేయగా స్థానిక మెడికల్ ఆఫీసర్ అందుబాటులో లేకపోవడంతో స్వయంగా తానే మెడికల్ ఆఫీసర్ కు ఫోన్ చేసి విధులకు హాజరు కానందుకు అతనిపై మండిపడ్డారు. పని వేళలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలను అందించాలని లేనియెడల విధుల పట్ల, వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

## ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పోలింగ్ ను
# కట్టుదిట్టంగా నిర్వహించాలి




### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి


జనగామ అర్బన్, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లను కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. శుక్రవారం, మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ శాసనమండలి, అలాగే వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లపై హైదరాబాదు నుంచి ₹రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్ లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ₹రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా పటిష్టమైన నిఘా పెట్టాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేయాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాల వంటి ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని అధికారులకు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు మౌలిక వసతులను కల్పించాలని, పోలింగ్ కేంద్రాలకు సంబంధిత అధికారులు వెళ్లి ఏర్పాట్లపై తనిఖీలు చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, అక్కడ సీసీ కెమెరాలు , నిరంతరాయంగా వెబ్ కాస్టింగ్





ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన సదుపాయాలు కల్పించాలని, ప్రతి పోలింగ్ బృందానికి పోలింగ్ సామగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బాక్స్ అందే విధంగా చూడాలని, వీటి తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని, ప్రతి రెండు గంటలకోసారి పోలింగ్ వివరాలను ప్రకటించాలని, పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తీసుకొని రావాలని, పోలీస్ భద్రతతో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని తెలిపారు. వీసీలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 12పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. మొత్తం 1,002 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. అలాగే ఒక రూట్ కు మూడు మండలాల చొప్పున నాలుగు రూట్ లను ఏర్పాటు చేశామని, నలుగురు సెక్టోరియల్ అధికారులను నియమించామని, అదే విధంగా 17 మంది పీఓలు, 18 మంది ఏపీఓలు, 37 మంది ఓపీఓలు, 18 మంది మైక్రో అబ్జర్వర్ లకు విధులు కేటాయించామన్నారు. వీరికి అవసరమైన శిక్షణ కూడా అందించామన్నారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని, పోలింగ్ కేంద్రాల నుంచి పోలింగ్ పూర్తయిన తర్వాత పటిష్ట భద్రతతో నల్గొండకు తరలిస్తామన్నారు. పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకోసారి నివేదికను అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని అదనపు కలెక్టర్, ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. సమావేశంలో ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం లో వరుస చోరీలు



కాళేశ్వరం ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్ సూర్య): భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో వరస చోరీలతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. చంద్రశేఖర్ స్వామి ఆలయం ముందున్న కూల్ డ్రింక్ షాప్ లో గురువారం రాత్రి చోరీ జరిగింది. షాపులో ఉన్న రూ25,000 నగదుతో పాటు ఇతర సామాగ్రి దొంగలించినట్లు బాధితుడు షేక్ బాబా తెలిపారు. అలాగే మజీద్ పల్లి కాలనీలో ఉన్న ముంగి మధునయ్య కిరాణం షాపులో నగదు, ఇతర సామాన్లు చోరీకి గురైనట్లు తెలిపారు. అంతకుముందు రెండు రోజుల క్రితం సమ్మద్ చికెన్ సెంటర్లో రాత్రి 15 కిలోల కోళ్లను దొంగలించారు. చోరీ జరిగిన షాపులను కాళేశ్వరం పోలీసులు పరిశీలించారు. దర్యాప్తు చేస్తామని ఎస్సై తమాషా రెడ్డి తెలిపారు.



# ఎమ్మెల్సీ పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు




**కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వెల్లడి**

**బ్యాలెట్ బాక్సుల తరలింపునకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు**

**కలెక్టర్లతో వీ.సీ ద్వారా సమీక్ష జరిపిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**

మహబూబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం మరియు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్,రెవెన్యు అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారీ తో కలిసి సమీకృత జిల్లా సముదాయాల కార్యాలయం వీ.సీ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, రిసెప్షన్ సెంటర్ కు బ్యాలెట్ బాక్సుల తరలింపు, పోస్టల్ బ్యాలెట్, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాలలో వసతులు, పోలీసు బందోబస్తు, ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్లు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, నిఘా బృందాల పనితీరు పర్యవేక్షణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత జిల్లాల కలెక్టర్లకు కీలక సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులతో మాట్లాడుతూ, ఈ.సీ మార్గదర్శకాల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి సదుపాయాలను సరిచూసుకోవాలని అన్నారు. షామియానాలు, తాగునీరు, వీల్ చైర్ వంటి వసతులతో పాటు, ప్రతి పోలింగ్ స్టేషన్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. పోలింగ్ ఏర్పాట్లపై చేపట్టిన చర్యల గురించి రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలు అమలయ్యేలా చూడాలన్నారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్ సిబ్బందికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ రిసెప్షన్ సెంటర్ కు తరలించాలని సూచించారు. బ్యాలెట్ పత్రాలు దెబ్బతినకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బ్యాలెట్ బాక్సుల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని, పోలీసు బందోబస్తు మధ్య వాటిని తరలించాలని తెలిపారు. సెక్టోరల్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, ఓటింగ్ పూర్తి పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేవిధంగా విధులు నిర్వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ జరపాలని, ఆయా పోలింగ్ కేంద్రాలలో కొనసాగే ఓటింగ్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓలు కృష్ణవేణి, గణేష్ ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.






# ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు



**- డీఎస్పీ రవీందర్**

**- మల్లంపల్లిలో చెక్ పోస్టు ఏర్పాటు**

ములుగు రూరల్, ఫిబ్రవరి 21 ( మేజర్ న్యూస్ సూర్య) : ఇసుక అక్రమ రవాణా, ఓవర్ లోడింగ్ చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ



ఎన్.రవీందర్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో చెక్ పోస్టు ఏర్పాటు చేశారు.




లారీలను ఆపి తనిఖీ నిర్వహించి వే బిల్స్, ఓవర్ లోడింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక తరలింపు చేపట్టాలన్నారు. నకిలీ బిల్స్, ఓవర్ లోడింగ్ తో వెళితే తప్పనిసరిగా చట్టరిత్యా చర్యలు తీసుకుంటామన్నారు. చెక్ పోస్టు వద్ద విధులు నిర్వర్తించే పోలీసు అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా తనిఖీలు నిర్వహించాలని, నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ఇసుక అక్రమ రవాణా కు ఎవరైనా పాల్పడినట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్ రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత




## షేర్ ఎన్జీవో మొబిలైజర్ జన్ను ప్రభాకర్

రాయపర్తి, ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్ సూర్య)బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని షేర్ ఎన్జీవో మొబిలైజర్ జన్ను ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి లో షేర్ ఎన్జీవో జస్ట్ రైడ్ ఫర్ చిల్డ్రన్స్ పోజిషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీలో సూర్య గ్రామైక్య, శివసాయి గ్రామైక్య సంఘం మహిళలకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ బాలికలకు వివాహం చేసినట్లయితే వారికి లక్ష రూపాయల జరిమానాతో పాటు రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించడం జరుగుతుందని అన్నారు. బాలికలు సోషల్ మీడియా పరంగా చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు.మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, మానవ అక్రమ రవాణాకు గురికావోద్దని అన్నారు. బాలికలపై జరిగే అఘాయిత్యాలకు 90% తెలిసిన వారి ద్వారానే జరుగుతున్నాయని అందుకే అప్రమత్తంగా ఉండాలని ఉన్నారు. మైనర్ బాలికలను వేధించిన వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన టోల్ ఫ్రీ నెంబర్ 1098 లేదా 100 సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఎ సీసీ పావని, సి ఎ యాకయ్య, సంఘం అధ్యక్షురాలు స్రవంతి, ఐత పూలమ్మ, సంఘం సభ్యులు చెడుపాక సారమ్మ, గారే మాధవి, గారే పద్మ,మాచర్ల సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ స్టేషన్ ను సందర్శించిన డీసీపీ రవీందర్

గీసుగొండ ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్(సూర్య): ఈనెల 27న జరగనున్న నల్గొండ-ఖమ్మం-వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ గీసుగొండ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలోని పోలింగ్ స్టేషన్ ను సందర్శించారు.ఆయన వెంట గీసుగొండ సిఐ ఎ.మహేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పట్టాభి ఉన్నారు. ఈ సందర్భంగా డీసీపీ రవీందర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని,ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు.

# ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



రాయపర్తి, ఫిబ్రవరి 21(మేజర్ న్యూస్ సూర్య)తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్యమకారుల సంఘం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు ఎనగందుల శ్యాంసుందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశానుసారము, జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ సూచనల మేరకు మండల కేంద్రంలో గల సబ్ పోస్ట్ ఆఫీస్ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి పోస్టు కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ప్రతి ఉద్యమకారుడుని గుర్తించి ప్రతి ఒక్కరికి 250 చదరపు గజముల స్థలా ఇవ్వాలని,జార్ఖండ్ తరహాలో 25,000 రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు.ఉద్యమకారుడి కుటుంబానికి 10 లక్షలు రూపాయల సబ్సిడీ రుణాలను ఎలాంటి పూచీకత్తు లేకుండా బ్యాంకుల నుండి ఇప్పించాలని అన్నారు.ప్రతి ఉద్యమకారుడిని ప్రభుత్వ గుర్తింపు కార్డు ఇవ్వాలని దాని ద్వారా రైలు, బస్సులలో ఉచితముగా ప్రయాణించుటకు సౌకర్యం కల్పించాలని కోరారు.

ప్రభుత్వం కల్పించే పథకాలలో ఉద్యమకారులకు వారి కుటుంబ సభ్యులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరుచూ పోస్టు కార్డు ఉద్యమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు మందాటి సుదర్శన రెడ్డి, సుదగాని వెంకటేశ్వర్లు, ఎండి నయీామ్, నాగండ్ల భాస్కర్, ఊడుగుల వెంకన్న, మంద యాకూబ్ రెడ్డి, మునావత్ సేవిలాల్, మునావతి లక్ష్మణ్ తేజావత్ సంతోష్, రావు రాజిరెడ్డి, చిలుముల్ల యాకయ్య, మాలోతు దేవేందర్, ముత్యం రవి, తాళ్ల పెల్లి స్వామి, పరమేశ్వర్, బోడ పట్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 33 ఏళ్ల తర్వాత కలుసుకున్న బాల్యమిత్రులు



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి21,మేజర్ న్యూస్ (సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి జడ్పీ హైస్కూల్లో చదివిన 1990-1991 ఎస్ ఎస్ సి బ్యాచ్ కి చెందిన 10వ తరగతి విద్యార్థులు శుక్రవారం గోవర్ధనగిరి దర్గా ఆలయం వద్ద కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళము ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరి ఒకరి కష్టసుఖాలను పంచుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 33 ఏళ్ల తర్వాత అందరూ కలుసుకోవడానికి కృషి చేసిన మంగు వేద ప్రకాష్ ను తోటి మిత్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మురళి, ఫసి, గట్టు రాజు, కళ్యాణ్ రాజేంద్రప్రసాద్, భువనేందర్, మల్లికార్జున్, విజయ్ కుమార్, శ్రీనివాస్, ప్రకాష్, బిక్కు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 21,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని ఈఆర్ఎల్ గార్డెన్స్ లో శుక్రవారం జరిగిన చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామానికి చెందిన గుర్రపు యాదగిరి కుమార్తె వివాహమహోత్సవానికి అలాగే మీదికొండ క్రాస్ రోడ్డు రాఘవాపూర్ లోని పుష్పలీల గార్డెన్స్ లో జరిగిన స్టేషన్ ఘనపూర్ మండలం నమిలిగొండ గ్రామానికి చెందిన పులి యాకయ్య గౌడ్ కుమారుని వివాహమహోత్సవ వేడుకలకు మాజి ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు,బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు,మార్కెట్ డైరెక్టర్ పేరాల సుధాకర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి, నాయకులు దశరధం,కాసాని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఎంఆర్పీ ధరలకే ఎరువులను విక్రయించాలి

## చౌటపల్లిలో కర్షక సేవ సహకార సంఘాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య శారద

వర్ధన్నపేట ఫిబ్రవరి 21(మేజర్ న్యూస్ సూర్య);వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఉదయం వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామం, పర్వతగిరి మండలంలోని చౌటపల్లి గ్రామంలోని కర్షక సేవ





సహకార సంఘాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సహకార సంఘాల ఎరువులను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లు మందులను, కోపరేటివ్ సొసైటీ రికార్డులను పరిశీలించారు.రైతులకు ఎంఆర్పి ధరలకే ఎరువులను విక్రయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా అక్కడే ఎరువులు కొనుగోలుకు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని, యూరియాను ఎక్కువగా వినియగించకుండా అవసరం మేరకే ఉపయోగించాలని సూచించారు.నల్లబెల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇష్టపడి చదవి భావి భారత పౌరులుగా ఎదగాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షల ప్యాడ్ లు, నోట్ బుక్స్ లను కలెక్టర్ అందించారు.కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి, అనురాధ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.












## రేపే గురుకులాల కామన్ ప్రవేశ పరీక్ష




ఇనుగుర్తి, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2025-2026 విద్యా సంవత్సరానికి 5 నుండి 9వ తరగతి బిసి,ఎస్సీ,ఎస్టీ మరియు జనరల్ గురుకులాల్లో అడ్మిషన్ల కొరకు రేపు జరగబోయే కామన్ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేశామని ఇనుగుర్తి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జయశ్రీ ఓ ప్రకటనలో తెలిపారు.ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఓఎంఆర్ సమాధాన పత్రాన్ని నింపుటకై అవగాహన కొరకు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు నిర్ణీత సమయానికి గంట ముందు ఉదయం 10:00 గంటలకు చేరుకోవాలని,పరీక్ష కేంద్రాలకు వచ్చేటప్పుడు బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్నులు,హాల్ టికెట్,పరీక్ష ప్యాడ్ వెంట తెచ్చుకోవాలని ఉదయం 11:00 గంటల తర్వాత నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడదని అన్నారు.

### విద్యార్థులు ఇష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి

### కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి

### ఘనంగా అన్యువల్ డే వేడుకలు






నెల్లికుదురు ఫిబ్రవరి21 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులు ఇష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరిగకూటిశ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని ప్రభుత్వజూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఘనంగా యాన్యువల్ డే నిర్వహించి,వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఫైనల్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొనిఅత్యంత శ్రద్ధతో చదివిపరీక్షలలో అత్యున్నతఉత్తీర్ణత శాతాన్ని పొందాలని అన్నారు.విద్యార్థులు చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమంలోకళాశాల ఉపాధ్యాయులు,అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందివ్వాలి





### మండల ప్రత్యేకఅధికారి జినుగు మరియన్న

### వసతిగృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన అధికారులు

నెల్లికుదురు ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వం అందిస్తున్న మెనూప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మండల ప్రత్యేక అధికారిపట్టు పరిశ్రమశాఖ అధికారిజీనుగు మరియన్నఅన్నారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు శుక్రవారంమండల కేంద్రంలోని అన్ని వసతి గృహాలనుపట్టు పరిశ్రమల శాఖ అధికారిమరి యన్న, తాసిల్దార్ రాజు,ఎంపీడీవో బాలరాజు వసతి గృహాలను తనిఖీ చేశారు అనంతరం వారుమాట్లాడుతూవిద్యార్థులకు మెనూప్రకారంనాణ్యమైన ఆహారాన్ని అందివ్వాలని,వ్యక్తిగత పరిశుభ్రత తో పాటుపరిసరాల పరిశుభ్రత పాటించాలనిఅన్నారు.వసతిగృహాలలో పెరటితోటల కూరగాయల పెంపకం చేపట్టాలని అన్నారు.ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులుపరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించేలాచర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు సుమలత,ఉపేందర్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యువ వైద్యుడిపై హత్యాయత్నం



కాజీపేట ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేటలోని విష్ణుపురి చౌరస్తాలో డాక్టర్ సుమంత్ రెడ్డి (ఎంబిబిఎస్) ఒక చిన్న క్లినిక్ పెట్టుకున్నాడు. ప్రతిరోజు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సాయంత్రం నుండి రాత్రి 9:30 వరకు తన క్లినిక్ కి వచ్చే పేషంట్లకి వైద్యం చేస్తుంటారు ఇదే క్రమంలో గురువారం సాయంత్రం సుమారుగా 09:45 నిమిషాల వరకు క్లినిక్ లో వ్యాధిగ్రస్తులను పరీక్షించి వరంగల్ లో గ్రీన్ వుడ్ పాఠశాలకు సమీపంలో కిరాయికి ఉంటున్న తన ఇంటికి వెళ్లే క్రమంలో వరంగల్ ఉర్సుగుట్ట భట్టుపల్లి రోడ్డులో కారులో వెళ్తున్న వైద్యుడిని ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు కారుని వెంబడించి చీకటి ప్రదేశంలో కారు ముందుకు వచ్చి ఆపై ప్రయత్నంలో తుండగులు వారి ద్విచక్ర వాహనం జారి క్రింద పడడం జరిగింది ఇది చూసిన వైద్యుడు వెంటనే కారు ఆపి వారిని కాపాడే ప్రయత్నం చేయగా మరో దుండగుడు వెనక నుండి ఇనుప రాడ్లతో దాడి చేశాడు వైద్యుడు కింద పడిపోవడంతో గుర్తు తెలియని వ్యక్తులు వాళ్ల వేసుకున్న రాయల్ ఎన్ఫీల్డ్ ద్విచక్ర వాహనంలో వెళ్లిపోయారు. సంఘటన జరిగిన కాసేపటికి రోడ్డుపై వెళ్తున్న ప్రయాణికులు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు అంబులెన్స్ ని పిలిపించి ప్రథమ చికిత్స నిమిత్తం వరంగల్ లోని మహాత్మా గాంధీ మెమోరియల్ ఆసుపత్రికి పంపించడం జరిగింది. ఎంజీఎం ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం హనుమకొండలోని కాళోజి సెంటర్ సమీపంలో ఉన్న యశోద ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కాజీపేట సిద్దార్ధనగర్ కు చెందిన సుమంత్ రెడ్డి (36) హంటర్ రోడ్డు లోని గ్రీన్ వుడ్ స్కూల్ దగ్గరున్న ఓ అపార్ట్మెంటులో నివాసం ఉంటున్నాడు. కాజీపేట విష్ణుపురి సెంటర్ లో క్లినిక్ నిర్వహిస్తున్నారు. గురువారం రాత్రి 9.45 గంటల సమయంలో కాజీపేట నుంచి (టీజీ0363232) కారులో వరంగల్ లోని తన నివాసానికి వస్తుడగా.. ఉర్సుగుట్ట- భట్టుపల్లి మధ్యనున్న మైసమ్మగుడి సమీపంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు కారును ఢీకొట్టారు. వారిని మందలించే క్రమంలో కారు దిగిన డా. గాదె సుమంత్ రేడ్డితో వాగ్వాదానికి దిగిన యువకులు ఒక్కసారిగా ఇనుపరాడ్లతో దాడి చేశారు. తల వెనకాల తీవ్రంగా కొట్టి పారిపోయినట్లు ప్రాథమికంగా తెలి సింది. రక్తం మడుగులో ఉన్న వైద్యుడిని స్థానికుల సమాచారంతో కాజీ పేట 108 అంబులెన్సు లో పైలెట్ రాజుసింగ్, ఈఎంటీ శివకుమార్ సహాయంతో ఎంజీఎం ఆసుపత్రికి తరలించాము. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఎంజీఎం వైద్యులు తెలిపారు. ఘటన జరిగిన పరిధి మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ కి వర్తిస్తుంది. యువ వైద్యుడికి మెరుగైన చికిత్స కోసం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు అని తెలిపారు.

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పెద్ద బాలశిక్ష పుస్తకాన్ని అందించిన జి జయరాజ్




కాజీపేట ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండల పరిధిలోని మడికొండ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జి జయరాజ్ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తను చదువుకున్నటువంటి కుమారి గూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ని విద్యార్థులకు పెద్దబాలశిక్ష పుస్తకాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ ఈరోజు అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం కనుక ఇంగ్లీష్ మోజులో పడి కన్నతల్లి లాంటి తెలుగును ఎప్పుడు మరిచిపోవద్దని, పాఠశాల విద్యార్థి దశలోనే తెలుగును స్పష్టంగా నేర్చుకోవాలని వారన్నారు ఉన్నతంగా ఉన్న వారు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఏదో రకంగా తన వంతు సహాయం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సంతాజీకి ఘన సన్మానం





నడి కూడ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కిషన్ రావు ఆధ్వర్యంలో.ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన నాయకుడు సుకినె సంతాజీని నడి కూడ మండలం నర్సక్క పల్లి గ్రామ వాస్తవ్యులు తెలంగాణ రైతు రక్షణ సమితి(టీ ఆర్ ఆర్ ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ.. స్వీట్స్ తినిపించి.. ఆరె కులస్తుల పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. అధికార పార్టీ నేతగా సంతాజి రైతుల పక్షాన కూడా సమస్యల పరిష్కారానికి చొరవ చూపించాలని కోరగా, సానుకూలంగా స్పందించారని వెల్లడించారు.గత ప్రభుత్వంలో ఆరె కులస్తుల కోసం హైదరాబాద్ లో కేటాయించిన భూమి రక్షణకు సంతాజీ శక్తి వచన లేకుండా కృషి చేశారని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వద్దకు సమస్యను తీసుకెళ్లి రూ.కోట్ల విలువైన భూమిని కాపాడారని చెప్పారు. సంతాజి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, ఆరె సంక్షేమ సంఘం నాయకులు సుకినె సుధాకర్ రావు, రవీందర్ హింగే, సంఘం మండల అధ్యక్షుడు కుడుతాడి రాజు, రైతు సంఘం నాయకుడు రైతు నాయకులు కోదాటి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాండ్ గాయత్రి హెూటల్ లిఫ్ట్ లో ప్రమాదం





### లిఫ్ట్ వర్కర్ పై పడ్డ లిఫ్ట్

### సెల్లార్ పార్కింగ్ వద్ద ఉన్న లిఫ్ట్

### మూసివేయడం తో ప్రమాదం

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి21 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ గ్రాండ్ గాయత్రి హెూటల్ లో లిఫ్ట్ మరమత్తులు జరుగుతున్న క్రమంలో ఒక్కసారిగా లిఫ్ట్ కింద పడడం తో లిఫ్ట్ మరమత్తులు చేస్తున్న లిఫ్ట్ వర్కర్ అంజి పై పడడంతో ప్రమాదానికి గురైయ్యారు. గ్రాండ్ గాయత్రి హెూటల్ లో లిఫ్ట్ మరమత్తులు వద్ద జరిగిన ప్రమాద సంఘటన ను చూసిన వారు తెలిపిన వివరాల ప్రకారం కొద్ది రోజులుగా గ్రాండ్ గాయత్రి హెూటల్ లో లిఫ్ట్ పనిచేయక పోవడం తో శుక్రవారం కొంత మంది వర్కరుల తో లిఫ్ట్ మరమత్తు పనులు చేస్తున్న క్రమంలో అంజి అనే వ్యక్తి పై లిఫ్ట్ ఒక్కసారిగా మీద పడిందని అన్నారు.లిఫ్ట్ కింద ఇరుక్కున్న వ్యకి ని సంఘటన స్థలానికి ఇంతేజిగంజ్ పోలీసులు చేరుకొని రిస్క్ టీం సహాయం తో లిఫ్ట్ వర్కర్ అంజి ని బయటకు తీశారు.గ్రాండ్ గాయత్రి హెూటల్ లో లిఫ్ట్ ప్రమాదానికి ప్రధాన కారణం.గ కొంత కాలంగా లిఫ్ట్ పనిచేయక పోవడం, సెల్లార్ పార్కింగ్ వద్ద ఉన్న లిఫ్ట్ మూసివేయడం తో ప్రమాదం జరిగిందని తెలిపారు.ఇంతేజార్గంజ్ సిఐ షుకుర్ సంఘటన స్థలానికి చేరుకొని గ్రాండ్ గాయత్రి హెూటల్ నిబంధనలకు విరుద్ధంగా గ్రాండ్ గాయత్రి లిఫ్ట్ నిర్మాణం చేపట్టారా,అనే విషయాన్ని సంబంధిత అధికారుల తో చర్చించి తదుపరి విచారణను చేపట్టి పూర్తి విషయాలను వెల్లడిస్తామని తెలిపారు.ప్రమాధానికి గురైన వ్యక్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# రాజలింగమూర్తి హత్యకు బిఆరెస్‌కు సంబంధం లేదు...?

### కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలను సరైనవి కావు

### రాజలింగమూర్తి హత్య పై సమగ్ర విచారణ జరిపి నిజా నిజాలు నిగ్గు తెల్చాలని డిమాండ్ చేస్తున్నాం.

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్గురి తిరుపతి రావు



మొగుళ్లపల్లి ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య ) భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నాగవల్లి రాజలింగమూర్తి దారుణ హత్యకు బి ఆర్ఎస్ పార్టీకి సంబంధం లేదని బి ఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు భల్గురి తిరుపతిరావు అన్నారు , శుక్రవారం ఆయన మాట్లాడుతూ పోలీస్ అధికారులు సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఒక్క పక్క రాజలింగమూర్తి హత్యకు కారణం భూ తగాదాలే అని పోలీస్ అధికారులు ఖచ్చితంగా చెబుతున్నా,మరోపక్క చనిపోయిన రాజలింగమూర్తి భార్య హత్య చేసిన వాళ్ళు ఈ నలుగురే అని పిటిషన్ లో పేర్కొన్నారని తెలిపారు.కానీ కాంగ్రెస్ పార్టీ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఏ విషయం తెలుసుకోకుండా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ హత్య వెనుక ఉన్నారని అవాక్కులు చవాక్కులు పేలడం దురదృష్టకరం అని అన్నారు.రాజలింగమూర్తి హత్య కేసులో రాజకీయం చేయడం సరికాదని,ప్రజలను పక్కదారి పట్టించే కాంగ్రెస్ పార్టీ చిల్లర మాటలు మాట్లాడొద్దని, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పై,బిఆర్ఎస్ పార్టీ నేతలపై అసత్య ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. మచ్చలేని నాయకుడిగా పేరు ఉన్న రమణారెడ్డి పై బురద చల్లడం సరైంది కాదన్నారు. ఎవరి చరిత్ర ఏంటో ప్రజలకు తెలుసు.ప్రభుత్వం లో ఉన్న మీరు న్యాయ విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని డిమాండ్ చేసారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్యపు మాటలు మానుకోవాలని సూచించారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం



తరిగొప్పుల ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సోలిపూలో వేడుకలు నిర్వహించారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మాల రాములు మాట్లాడుతు అమ్మ భాష గొప్పదనాన్ని వివరించడం జరిగింది ఎన్ని భాషలు నేర్చుకున్న అమ్మ భాషను మర్చిపోవద్దు అని అమ్మ భాషతోనే అమోఘమైన శక్తి వస్తుంది అని తెలుపడం జరిగింది అనంతరం మాతృభాష అయినా తెలుగు ఉపాధ్యాయురాలు %ంఅతీఅమ్మిశ్రీశ్రీఖ% పద్మావతి ఆధ్వర్యంలో విద్యార్థులచే మాత్రు బాషా గొప్పదనాన్ని తెగిపే విధంగా తెలుగు భాషలోని వివిధ అంశాలపై ప్రదర్శన యివ్వడం జరిగిందీ విద్యార్థులు తెలుగు భాషలోని పొదుపు కథలు సామెతలు జెంట పదలు చిక్కుప్రశ్నలు పద్యాలు చలోక్తులు జాతియ్యాలు సోది చెప్పడం తమాషా ప్రశ్నలు తెలుగు వంటలు ఆటలు అంశాలపై ప్రదర్శనలు విద్యార్థులు యివ్వడం జరిగింది అనంతరం మాత్రు బాషా తెలుగు ప్రాముఖ్యతను తెలుపుతూ సాగిన విద్యార్థుల నృత్యా ప్రదర్శన అందరిని ఆకట్టుకోవడం జరిగింది కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుళ్లపెల్లి పద్మజ, బొనగాని సారంగపాణి, భృంగి కార్తీక్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఔదార్యం ...!

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



మొగుళ్లపల్లి ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) పి ఆర్ ఆర్ ఫౌండేషన్ఔదార్యంతో బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేశారువివరాల్లోకెళ్తే మండలంలోనిరంగాపురం గ్రామం లో ఇటివల పొడ్గుల రాజనర్సమ్మ మృతి చెందగా ఆ కుటుంబ సభ్యులకు పి ఆర్ ఆర్ ఫౌండెషన్ ఆధ్వర్యంలో పొలినేని రామారావు ఆదేశాల మేరకు 25కిలోలబియ్యం అందచేశారు.ఈకార్యక్రమంలో ఫౌండెషన్ సభ్యులు నామిని శ్రీనివాస్,గాలిసుధాకర్,వెల్దండి చంద్రమౌళి,చిలువేరుసధయ్య,బాల్త రమేష్ మోత్కూరి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మహేందర్ రెడ్డిని పరామర్శించిన డాక్టర్ సంతోష్ కుమార్



పరకాల రూరల్ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామం లో బీజేపీ సీనియర్ నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి తల్లి కొమ్మిడి కాంతమ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమం లో పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్, టౌన్ అధ్యక్షులు గాజుల నిరంజన్ బీజేపీ నాయకులు తండ కుమారస్వామి, ఎదునూరి లింగయ్య, చిర్ర చక్రపాణి,మల్లారెడ్డి, జన్ను లింగయ్య, సాయి కుమార్,ప్రమోద్ కుమార్, కొమురయ్య,తడుక సురేష్, విజయ్ గార్లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం





తరిగొప్పుల ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) బిజెపి మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండలం లోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల లో బిజెపి బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి అని ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి గారు జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ గారు , రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ మంత్రి గుండె విజయ రామారావు గారు రాజమౌళి గౌడ్ గారు జనగామ నియోజకవర్గ కన్వీనర్ శశిధర్ రెడ్డి జిల్లా నాయకులు బల్ల శ్రీనివాస్ గారు బేజాడీ బీరప్ప గారు లేగా రామ్మోహన్ రెడ్డి దేవర ఎల్లయ్య ,మరియు మండల సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి బండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

## రెగ్యులరైజ్ చేయాలని విద్యా కమీషన్ చైర్మన్ కు వినతి



హనుమకొండ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ సూర్య,కాకతీయ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న బోధనేతర కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళికి వినతి పత్రం సమర్పించారు కేయూ బోధనేతర కాంట్రాక్ట్ ఉద్యోగ సంఘాల జాక్ నాయకులు. శుక్రవారం హైదరాబాద్ లోని విద్యా కమిషన్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో చైర్మన్,సభ్యులను కలిసి వినతి పత్రం అందించి కాకతీయ విశ్వవిద్యాలయ బోధనేతర కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని,సుమారు 30 సంవత్సరాల నుండి పని చేస్తూ రెగ్యులరైజ్ కాక ఉద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని కోరగా చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు సంఘ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జాక్ నాయకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, నాగుల శివప్రసాద్,రాయికంటి సురేష్ కుమార్, డాక్టర్ శాగంటి శ్రీనివాస్,కొడవటిగంటి దయాకర్,సంగాల రాజమౌళి,డాక్టర్ ఆకునూరి సూదయ్య పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి..





### పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీవో ఆంజనేయులు

పరకాల రూరల్ ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్:మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో మంజూరు చేయబడిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలిమండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు. శుక్రవారం ఏపీఓ ఇందిర ఈసీ రజనీకాంత్ టెక్నికల్ అసిస్టెంట్లు నాగరాజు సుమలత లతో కలిసి పరకాల మండలం నాగారం, లక్ష్మీపురం, పైడిపల్లి గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు చేయబడిన పౌల్ట్రీ షెడ్, క్యాటిల్ షెడ్ నర్సరీ పనులను పరిశీలించి ఈ నెల చివరి వరకు పనులు పూర్తి చేసినట్లైతే మార్చి నెలలో చెల్లింపు చేయడం జరుగుతుందని లబ్ధిదారులకు సూచించారు మరియు అలాగే కమీషనర్ పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ హైదరాబాదు ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో కనీసం 50 మంది కూలీలు పనికి వచ్చేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అజోల్లా, నాడెప్ కంపోస్టు, పశువుల షెడ్ లు, పండ్ల తోటల పెంపకం, ఫాం పాండ్స్, భూమి అభివృద్ధి పనులు ప్రజా ఇంకుడు గుంతలు, పొలం బాట లాంటి వ్యక్తిగత పనులు చేసే విధంగా ప్రచారం చేయాలని పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు సంబందిత లబ్దిదారులు, పంచాయతీ కార్యదర్శులు రిజ్వానా, దినేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు కోమల, చిరంజీవి పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎన్నికల్లో హరికృష్ణ గెలుపు ఖాయం

**- ఎస్సీ, ఎస్టీ, బీసీ పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలి**

**- బీసీలను విస్మరించి రెడ్డి అభ్యర్థులను పెట్టిన బిజెపి, కాంగ్రెస్ లకు ఓటుతో బుద్ధి చెప్పాలి**

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కత్తి రమేష్**



కమలాపూర్ ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ సూర్య :- నిరుద్యోగ యువకుల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచిన ప్రసన్న హరికృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కత్తి రమేష్ పట్టభద్రులను కోరారు. శుక్రవారం కమలాపూర్ మండలంలోని గోపాలపూర్, శనిగరం, మాదన్నపేట, గూనిపర్తి గ్రామాల్లో స్వతంత్ర అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కు మద్దతుగా ఓటర్ల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, బీసీ ఉద్యమాలు బలంగా నడుస్తున్నప్పటికీ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒంటెద్దు పోకడలకు వెళ్తూ ఎస్సి బీసీలను విస్మరిస్తూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయా పార్టీలు రెడ్డి సామాజిక వర్గం నుండి అభ్యర్థులను బరిలో నిలిపారని ఆ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలంటే బహుజన బిడ్డ ప్రసన్న హరికృష్ణకు మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి ఎస్సీ ఎస్టీ బీసీల దమ్మేంటో చూపించాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో ప్రసన్న హరికృష్ణ ముందుకు సాగుతున్నారని పే బ్యాక్ ద సొసైటీ లో భాగస్వామ్యం అవుతూ ఆయన జీతం నుండి 30 శాతం జీతాన్ని సమాజ సేవ కోసం ఖర్చు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులకు ఉచితంగా ఆన్లైన్ క్లాసులు నిర్వహిస్తూ అండగా నిలుస్తున్నారని తెలిపారు. నిరుద్యోగ సమస్యలపై పోరాటం చేయడానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణ కు బ్యాలెట్ లోని సీరియల్ నెంబర్ 3 పై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీలు ఆలోచించి ఓటు ని దుర్వినియోగం చేసుకోకుండా సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు పల్లె ప్రశాంత్, పోరండ్ల తిరుపతి, గుండెకారి రవి, గొల్ల రమేష్, ముడిదే కృష్ణ, ఎగ్గడి సతీష్, అశోక్, సత్యం, ఐలయ్య, రమేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సాంకేతిక సంస్థ నిట్ ను సందర్శించిన విద్యార్థులు





కమలాపూర్ ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు శుక్రవారం వరంగల్ జాతీయ సాంకేతిక సంస్థ నిట్ ను సందర్శించారని ప్రిన్సిపల్ అనిత తెలిపారు. విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక అంశాల్లో అవగాహన కల్పించడంతోపాటు విద్యార్థులకు ప్రయోగశాలలను చూపెట్టి అవగాహన కల్పించి నిట్ పరిశోధనల గురించి ఆచార్యులు వివరించడం జరిగిందన్నారు. విద్యార్థులు పరిశోధన కేంద్రాలను సందర్శించడం వల్ల జ్ఞానం పెరుగుతుందని విద్యార్థుల మంచి భవిష్యత్తుకు బాటలు వేస్తుందని దానికి సహకారం అందిస్తున్న ప్రిన్సిపల్ అనిత ను నిట్ ఆచార్యులు అభినందించారు. అనంతరం జూ పార్క్, సైన్స్ సెంటర్, భద్రకాళి దేవస్థానము ను సందర్శించారు.

## వంగర గురుకులంలో రేపు వీటీజి సెట్ 2025



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 21(మేజర్ న్యూస్ సూర్య ):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పీవీ రంగారావు బాలికల గురుకుల పాఠశాల లో ఆదివారం జరిగే 5 వ తరగతి కామన్ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్, పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్ ఆఫ్రిన్ సుల్తానా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాలలో 130 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రానికి ఉదయం 10 గంటలకు చేరుకోవాలని, 11 గంటలకు పరీక్ష మొదలవుతుందని పేర్కొన్నారు. బ్లూ, బ్లాక్ బాల్ పాయింట్ పెన్నులు, హాల్ టికెట్, పరీక్ష ప్యాడ్ వెంట తెచ్చుకోవాలన్నారు. నిర్ణిత సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడదని అన్నారు.

## పోతారంలో స్వయం పరిపాలన దినోత్సవం



తరిగొప్పుల ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్ సూర్య మండలంలోని పోతారం పాఠశాలలో శుక్రవారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు ప్రధానోపాధ్యాయురాలుగా విద్యార్థిని కుమారి ప్రణయ, %వీజూ% గా కుమారి సిరి వెన్నెల వ్యవహరించారు. రోజంతా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠశాలను నిర్వహించారు. ఉపాధ్యాయులుగా విద్యార్థులు తమ అనుభవాలను మధ్యాహ్నం జరిగిన సమావేశంలో వెల్లడించారు. ఉపాధ్యాయులు బోధన అభ్యసనలో ఎంత కష్టతరమో తెలుసుకున్నామని విద్యార్థులందరూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అనిత,క్రాంతి కుమారి,సిద్ద రెడ్డి, దివ్యవాణి, లక్ష్మణ్ , మండల విద్యాశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

### ఇసుక ట్రాక్టర్ సీజ్



డోర్నకల్ ఫిబ్రవరి 21: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ ఉమ్మడి మండలంలోని చిలుకోయ్యలపాడు నుంచి ఇసుక తోలుతున్నా ట్రాక్టర్ ను సీజ్ చేసి ట్రాక్టర్ డ్రైవర్ శ్రీకాంత్ ఓనర్ మాన్య పై కేసు నమోదు చేసినట్లు సీరోల్ ఎస్సై నగేష్ తెలిపారు

# పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు వినతి పత్రం అందజేత



కురవి పీబ్రవరి 21,మేజర్ న్యూస్ (సూర్య):పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం కురవి మండల కమిటీ అధ్యక్షులు గుగులోత్ రాము నాయక్ ఆధ్వర్యంలో ఎంపీడి ఓ వీరబాబు, జెడ్పి సి ఈ ఓలకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా ఆ సంఘం అధ్యక్షులు రాము నాయక్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో నిధులు లేకపోవడంతో పంచాయతీ సిబ్బందికి జీతాలు లేక, రోజువారి ఖర్చులు,నిర్వహించలేకపోతున్నామని ఆయన అన్నారు.ఒక్కో పంచాయతీ కార్యదర్శి సుమారు నాలుగు నుండి అయిదు లక్షలు ఖర్చు చేశారనిఅన్నారు.గ్రామాలలో సర్పంచులు పదవి కాలం ముగిసిన నాటి నుండి ప్రత్యక్ష అధికారులు పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పంచాయతీ పాలన నిర్వహిస్తున్నారు. పంచాయతీ ఖాతాలన్నీ ఖాళీగా ఉండడంతో కేంద్రం,రాష్ట్రం ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయకపోవడంతో గత కొన్ని నెలలు గా జమ చేసిన చెక్కులు విడుదల కావట్లేదని అన్నారు.కార్యదర్శులు జేబులో నుంచి పెట్టుబడి పెడుతున్నామని,గత కొంత కాలం గా నిధులు లేకపోవడంతోఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు.రాష్ట్రంలో ఏ ఒక్క ఉద్యోగి కూడా తన జీతం డబ్బులతో తన ఇంటికి తన కుటుంబానికి మాత్రమే ఖర్చుచేసుకుంటారని, గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఒక్క పంచాయతీ కార్యదర్శులు మాత్రం తమ తమ జీతాలు నుండి ఖర్చు చేయవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.రాబోవు వేసవి కాలం లో గ్రామాల్లో మంచినీటి సమస్య, శానిటేషన్ తదితర సమస్యలను పరిష్కరించలేమని తేల్చి చెప్పారు. కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి బందెల రాజు ఆయా గ్రామాల కార్యదర్శులు సహదేవరాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ,ఖమ్మం,వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీఎన్నికలు బహుజన కులాలకు పరీక్ష





కేసముద్రం,ఫిబ్రవరి 21:మున్నూరుకాపు సంఘం మహబూబాబాద్ జిల్లా శాఖ ఆద్వర్యంలో జిల్లా అధ్యక్షుడు నీలం శ్రీనివాస్ అధ్యక్షతనహానిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిదిగా విచ్చేసిన మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుట్టం పురుషోత్తమ రావు మాట్లాడుతూ..రాష్ట్రంలో బీసీ వాదం బలంగా ఉందని,బిసిలు రాజ్యాధికారం సాధించు కోవాలంటే హాహుజన కులాలు ఏకమై ,చట్ట సభలలో బహుజన ప్రజాప్రతినిధులసంఖ్య పెరగాలని అన్నారు. రానున్న కాలం బీసీల రాజ్యమేనని, మాజీ ఎమ్మెల్సీ ప్రస్తుత బహుజన కులాలు బహుజన ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీసీ అభ్యర్ధి పూల రవీందర్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని హాన్నారు. మరో అతిథి బి సి ఉద్యమ కారుడు, హిందూ బీ సి మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్ధేశ్వర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీసీలను గెలిపించి బడుగుల ఆత్మగౌరవాన్ని కాపాడలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు బీసీల ఐక్యతకు పరీక్ష అని , మేధావులైన,సమాజ నిర్మాతలైన ఉపాధ్యా యులు, అధ్యాపకులు, ఆచార్యులు వేసే ఓటు ద్వారా గ్రామ గ్రామాన రాష్ట్రము మొత్తం బహుజన వాదంతో మారుమ్రోగాలని అందుకు బీసీలందరూ ఏకం కావాలన్నారు. బీసీ,ఎస్ సి,ఎస్ టీ ఉపాధ్యాయులు పూల హావీందర్ గెలుపు మన బహుజనుల గెలుపుగా భావించాలని కోరారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా గోపి , జిల్లా ముఖ్య సలహాదారుడు తుంపిళ్ళ శ్రీనివాస్, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జిన్నరెడ్డి శ్రీనివాస్,జిల్లా ప్రచార కార్యదర్శి మద్దెల రమేష్, మున్నురుకాపు యువజన సంఘం అధ్యక్షుడు పిట్టల శ్రీకాంత్, మున్నురుకాపు సంఘం సీనియర్ హాయకులు పిట్టల జగన్నాథం, కొమ్ము కేశవులు ,పద్మం మహేష్ , బి సి ఉద్యమ కారుడు హిందూ బీ సి మహాసభ, రాష్ట్ర అధ్యక్షులు పర్వతం సతీష్ తదితరులు పాల్గొన్నారు. సమవేశ అన%శీ%తరం మున్నూరు కాపు సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా గోపి నేతృత్వంలో నాయకులు పట్టణంలోని వివిధ స్కూళ్ళలో, కళాశా లలో అధ్యాపకులను కలసి హాబ్రవరి 27 న జరిగే ఖమ్మం వరంగల్ నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీరియల్ నెంబర్ 17 హాూల రవీందర్ ఎదురుగా 1వ, ప్రాధాన్యత ఇచ్చి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్దించారు.

# ఘనంగా 25వ వార్షిక వివాహ వేడుక

### తీపీస్మృతులను తిరిగి అనుభవించిన బండి మంజుల యాకన్నదంపతులు




నెల్లికుదురు ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్(సూర్య) మూడుముళ్ల బంధంతో ఏడడుగులు నడుస్తూ జన్మజన్మలు తోడుంటాననే వాగ్దానంతోఒక్కటయ్యే దాంపత్యం 25వ వార్షిక వివాహ వేడుకనుసిద్ధం చేసింది.గురువారంమండల కేంద్రంలోని బండి యాకయ్యదంపతులువిజయవంతంగా వారి వివాహ బంధాన్నినిలుపుకుంటూ సంతోషంగా బంధుమిత్రులతో25వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించి,అలనాటి తీపిపెళ్లి గుర్తులనుతిరిగి సరదాగా వారి దాంపత్యాన్ని బలపరుచుకునే విధంగాఆటపాటలతోగడిపారు.వారి వివాహ బంధం నిండు నూరేళ్లు ఉండాలని బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోతల్లితండ్రులుబండి రంగయ్య ఉప్పలమ్మ,అత్త మామమడిపెద్ది బిక్షపతి వెంకటలక్ష్మి, డాక్టర్ వెంకన్న హేమా,ఎదునూరి వెంకన్న శోభ,దొంతుల వెంకన్న హైమా,సలుగు శ్రీనాథ్,బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠినచర్యలు.
### సీరోల్ ఎస్సై సి హెచ్ నగేష్.
### ఇసుక ట్రాక్టర్ సీజ్. ఇద్దరిపై కేసు నమోదు.



కురవి పీబ్రవరి 21,మేజర్ న్యూస్ (సూర్య):అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని సీరోల్ ఎస్సై సి హెచ్ నగేష్ అన్నారు.శుక్రవారం చిలుక్కోయిలపాడు నుండి సీరోలు కి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేసి ట్రాక్టర్ డ్రైవర్ బాణోత్ శ్రీకాంత్, ట్రాక్టర్ యజమాని మాన్యాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

### క్రేన్ కూలిన ప్రమాదంలో మరొకరు మృతి



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 21(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో పూడిక తీస్తుండగా గురువారం క్రేన్ బావిలో పడింది. ఈ ఘటనలో గండికోట ఎల్లయ్య మరణించగా, తీవ్రంగా గాయపడిన వేల్పుల వెంకటయ్య (55) ను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. వెంకటయ్య తల, ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మరణించినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్ అందజేత.



కురవి పిబ్రవరి 21,మేజర్ న్యూస్ (సూర్య ): సీరోలు మండలం కొత్తూరు గ్రామ శివారు గుజిలితండా అంగన్వాడీ కేంద్రం లో ప్యాన్ లేక పిల్లలు ఇబ్బంది పడుతుండటాన్ని గమనించిన కొత్తూరు గ్రామానికి చెందిన మలిశెట్టి వేణు తన క్లాస్ మేట్ తాళ్ళసంకీస కు చెందిన రేషన్ డీలర్ తుమ్మలపల్లి కవిత కు తెలపడంతో వెంటనే స్పందించిన ఆమె వారి తండ్రి కోండపల్లి రాంచంద్రయ్య జ్ఞాపకార్థంగా సీలింగ్ ఫ్యాన్ ను అంగన్వాడీ కేంద్రానికి తన స్నేహితుడైన మలిశెట్టి వేణు చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో బాదావతు రవీందర్.రాయభారపు వినయ్అంగన్వాడీ టీచర్ జాటోతు సరిత.ఆయా దరావతు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడలలో రజిత పథకాన్ని పొందిన జూనియర్ కళాశాల విద్యార్థులు

### కళాశాల గేమ్స్ ఇంచార్జ్ సుధాకర్



నెల్లికుదురుఫిబ్రవరి 21 మేజర్ న్యూస్(సూర్య) జూనియర్ కళాశాలనుండి జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడమే గొప్ప విషయం అనుకుంటే,జాతీయస్థాయిలో రజిత పథకంఅందుకోవడం గర్వకారణం గా ఉందని కళాశాల గేమ్స్ ఇంచార్జ్ సుధాకర్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోకళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన సమావేశంలోజాతీయస్థాయి, రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయిపోటీలలోపొందిన విద్యార్థులకు ట్రోఫీలు అందజేశారు. అనంతరంప్రిన్సిపాల్ తో కలిసిగేమ్స్ ఇన్చార్జ్ సుధాకర్ మాట్లాడుతూ జాతీయస్థాయి పెన్సిల్ క్రీడలలో మూడవవిజేత మహమ్మద్ అసిఫ్ రజిత పథకాన్ని,రాష్ట్రస్థాయి మోడ్రన్ కబడ్డీమొదటి విజేతగాజిల్లా తరఫున కుమారస్వామి,గుజ్జు నూరి అన్వేష్,భూక్య సాగర్,బ్రహ్మం,గణేష్,అక్షిత,కల్పన రాష్ట్రస్థాయి క్రీడలలోద్వితీయ విజేతలుగా నిలిచారని అన్నారు.క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి వరకునెల్లికుదురు విద్యార్థులుఅన్నింట్లో ముందు ఉండగలరని నిరూపించారని అన్నారు.క్రీడల వల్ల మానసిక ప్రశాంతత పాటుశారీరక దృఢత్వంకలుగుతుందనిభవిష్యత్తులో క్రీడా విభాగాల్లోఅవకాశాలుఅందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలోకళాశాల అధ్యాపక బృందంశ్రీనివాస్,ప్రకాష్ బాబు,కవి రాజు,రామ్మూర్తి,వెంకటేశ్వర్లు, రఘురాం,యకన్నా,బాబు,సతీష్,శ్రీనివాస్,అనిల్,మహేందర్,నాగేశ్వరరావు,సు భాష్,అధ్యాపకేతర బృందంలక్ష్మణ్ ప్రదీప్ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లింది







### ఎర్ర జెండా వైపు చూస్తున్న ప్రపంచ యువత
### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు
### సిపిఐ కార్యాలయంలో రెడ్ బుక్ డే

హనుమకొండ, ఫిబ్రవరి 21, మేజర్ న్యూస్ సూర్య,పెట్టుబడి దారీ వ్యవస్థకు కాలం చెల్లిందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. కమ్యూనిస్టు ప్రణాళిక రెడ్ బుక్ డే విడుదల సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని అన్ని భాషలలో అచ్చు అయి నేటికీ ఎక్కువ సంఖ్యలో కమ్యూనిస్టు ప్రణాళికను అధ్యయనం చేస్తున్నారని, దాని మార్గంలో కొనసాగేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రపంచంలో మతోన్మాదులు మూఢ నమ్మకాలు పెంచి పోషిస్తున్నారని, వారికి సైన్స్ మీద నమ్మకం ఉండదని, ప్రపంచ మానవాళి మనగడ కోసం కమ్యూనిస్టులు బూర్జువ వర్గంపై నిరంతరం పోరాడుతున్నారని, సైన్స్ ను, భౌతిక వాదాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.
నేటి కార్పొరేట్ యుగంలో మూడ మూఢనమ్మకాల విస్తృత.ప్రచారానికి ఎక్కువ ప్రాధాన్యత నిస్తున్నారని, వేగంగా మానవుడు కంప్యూటర్ యుగంలో కొనసాగుతున్న నేటి సందర్భంలో దేశంలో జాతీయ వాదం పేరుతో వారు అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్నారని అన్నారు. పెట్టుబడుదారి వ్యవస్థ బల పడే కొద్దీ సమాజంలో అంతరాల పెరుగుతాయని, పెట్టుబడిదారి వ్యవస్థలో నిరుద్యోగం పెనుభూతంలా కొనసాగుతుందని అన్నారు. కమ్యూనిస్టు ప్రణాళిక ఏర్పడి 177 సంవత్సరాలు కొనసాగుతున్నా ప్రపంచంలో అన్ని భాషల్లో ఎక్కువగా ప్రచురితం అయ్యి ప్రజలు చదువుతున్నారని,కారల్ మార్క్స్ ఎంగెల్స్.. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఎలా దోపిడీ గురవుతున్నారో కార్మికులు తమ హక్కుల సాధన కోసం పెట్టుబడుదారి వ్యతిరేకంగా సమాజ స్థాపన కోసం అంతరాలేని సమాజం కోసం బానిస సమాజానికి వ్యతిరేకంగా భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా.. వెట్టి చాకిరి ఎనిమిది గంటల పని విధానం కోసం ఎలా ఉద్యమించాలో తెలిపారన్నారు. ప్రపంచ గతిని మార్చిన కమ్యూనిస్టు ప్రణాళిక ను కార్యకర్తలు నాయకులు ఎక్కువ సంఖ్యలో నిరంతరం అధ్యయనం చేయాలని, దేశ పరిస్థితులను ఆ ప్రాంతంలో పరిస్థితులను అధ్యయనం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం మార్క్స్ ఎంగెల్స్.. రచనలను. చదవాలని నిరంతరం అధ్యయనం సమాజాన్ని మార్పు కోసం సమాజ స్థాపన కోసం ముందుకు సాగాలని ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు కోరారు అనంతరం కమ్యూనిస్టు ప్రణాళిక పుస్తకాలను మరి పార్టీసాహిత్యాన్ని కార్యకర్తలకు నాయకులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్,అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లెరు వీరస్వామి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునగాల బిక్షపతి, నాయకులు బత్తిని సదానందం, వేల్పుల సారంగ పాణి, కొట్టెపాక రవి, కండె నరసయ్య, దామెర సుదర్శన్, ఏదునూరి వెంకటరాజం, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిషేధిత వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు -ఎస్సై రమేష్ బాబు

నెల్లికుదురు ఫిబ్రవరి 21 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వ నిషేధిత వ్యాపారాలు చేస్తేఎంతటి వారికైనా పట్టణ చర్యలు తప్పవనిఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు.శుక్రవారం మండలంలోని రావిరాల గ్రామంవద్దనమ్మదగిన సమాచారం మేరకుకారులో తరలిస్తున్న నల్ల బెల్లాన్ని నెల్లికూదురు పోలీసులు స్వాధీన పరుచుకున్నారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం తొర్రూర్ నుండి కారులో గుగులోతు జాను గుప్పడి తండా రాయపర్తి,గుగులోతు పవన్ మల్లంపల్లి గుర్తురు అనే ఇద్దరు వ్యక్తులుజామ తండా కు చెందిన గుగులోతునగేష్,వస్త్రం తండా కు చెందిన గుగులోతు రవికి అప్పగించడానికి పదిబస్తాల నల్ల బెల్లం,రెండు బస్తాల పట్టికతరలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.వీటి విలువ సుమారుగా70 వేలు ఉంటుందనిఅన్నారు.



## పోస్ట్ ఆఫీస్ సేవలు మా బతుకుల్లో వెలుగులు నింపాయి





...ప్రమాద బీమా పొందిన కుటుంబ సభ్యులు...

సంగెం, ఫిబ్రవరి 21 (మేజర్ న్యూస్ సూర్య)మండలంలోని తీగరాజుపల్లి గ్రామానికి చెందిన సూత్రపు సదయ్య గత కొద్ది రోజుల క్రితం ద్విచక్రపాహనంపై వెళుతుండగా ఎదురుగా వచ్చిన మరో ద్విచక్రవాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పోస్టల్ ఇన్సూరెన్స్ అధికారులు శుక్రవారం రోజున తీగరాజు పల్లి గ్రామానికి చేరుకొని సదయ్య కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ డబ్బులను సదయ్య.భార్య స్వరూప కుమారుడు రఘు కు 10 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఇట్టి పోస్టల్ ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించి ఇన్సూరెన్స్ చేయించిన బిపిఎం ఇటికాల శ్రీధర్ ను ఎస్ పి ఓ ఎస్ వరంగల్, రవికుమార్ , అభినందించారు. పోస్ట్ ఆఫీస్ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని గ్రామ బ్యాంకు అయిన పోస్ట్ ఆఫీస్ ను సద్వినియోగం చేసుకోవాలని ఐపిపిబి మేనేజర్ ప్రమోద్ తెలియజేశారు. ఈ అవగాహన సదస్సుతో ప్రజలకు పోస్ట్ ఆఫీస్ సేవల గురించి పూర్తిగా అర్ధమైనట్లు గ్రామస్తులు తెలియజేశారు ఈ విషయం తెలియక ఎన్నో బ్యాంకుల చుట్టూ తిరిగి నానా ఇబ్బందులు పడ్డట్లు అవగాహన సదస్సుకు హాజరైన నాయకులు ప్రజలు తెలియజేశారు. ఇకనుండి పోస్ట్ ఆఫీస్ సేవలనే కచ్చితంగా వినియోగించుకుంటామని ఇలాంటి అవగాహన సదస్సు కలిగించి పోస్ట్ ఆఫీస్ సేవల గురించి వివరించినందుకు పోస్ట్ ఆఫీస్ కు సంబంధించిన ఎస్ పి ఓ ఎస్ రవికుమార్ ,ఐ పీ ఓ సైదా నాయక్, ఐపిపిబి మేనేజర్ ప్రమోద్, పోస్ట్ ఆఫీస్ డిపార్ట్మెంట్ అధికారులను ప్రజలు అభినందించారు ఈ కార్యక్రమంలో ఐపిపిబి మేనేజర్ ప్రమోద్, ఐపిపిబి ఉదయ్, ఎగ్జిక్యూటివ్ లింగమూర్తి, అశోక్, నరేష్, బి పి ఎం శ్రీధర్, బిపిఎన్ ఎల్లయ్య, పోస్టల్ సిబ్బంది,బజాజ్ ఇన్సూరెన్స్ గ్రూప్ సభ్యులు, గ్రామ మాజీ సర్పంచ్ రమా గోపాల్, మాజీ ఎంపీటీసీ నరసింహస్వామి, సొసైటీ డైరెక్టర్ భాస్కర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ భాషా దినోత్సవం





తొర్రూర్ పిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) అంతర్జాతీ య మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ టీచర్స్ ఆధ్వర్యంలో ఎంపీపీఎస్ దాట్ల పాఠశాలలో క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం చింతల సురేష్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు తెలుగు కాఫీ రైటింగ్ బుక్స్ , పలకలను అందజేయడం జరిగింది .అదేవిదంగా విద్యార్థులకు తెలుగు ప్రాముఖ్యత ను వివరిస్తూ ,తెలుగు పదాలను విద్యార్థులకు నేర్పించడం జరిగింది. సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ గారు మాట్లాడుతూ అంతర్జాతీయ భాష దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ , విద్యార్థులకు తెలుగు భాష గొప్పదనాన్ని వివరిస్తూ, మాతృభాషలో బోధన జరిగినట్లయితే విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థనం చేసుకుంటారని, మాతృభాష యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. విద్యార్థులు మాతృభాషలోనే మాట్లాడాలని , మాతృభాష తల్లి లాంటిదని, దేశభాషలందు తెలుగు లెస్స అనే నా నుండిని ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి వి .సురేష్ కుమార్, కోశాధికారి ఎద్దు వెంకన్న, క్లబ్ ప్రతినిధులు తోట రమేష్ , రామయ్య , ఉపాధ్యాయులు షేక్ పాషా, అనిత, రవీందర్ కవిత, అపర్ణ, అంగన్వాడి టీచర్ కమలమ్మ పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన పాలకుర్తి సోమనాధుని మ్యూజియం



పాలకుర్తి పిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పాలకుర్తి ప్రాంత తొలి తెలుగు సాహిత్య కవి శ్రీ పాలకూర్కి సోమనాధుని మ్యూజియం లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని బంజారా హక్కుల పోరాట సమితి (%దీన్రూ%) వ్యవస్థపాక అధ్యక్షులు శ్రీ బానోత్ మహేందర్ నాయక్ పాలకుర్తి తహసీల్దార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ నాయక్ మాట్లాడుతూ మన తెలుగు జాతి ఖ్యాతి మరియు తెలుగు సాహిత్యన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహా యోధుని మ్యూజియం లో ఇలా అసాంఘీక కార్యకలాపాలు, మరియు తాగుభోతుల అడ్డా మారిపోతుందని, అందుకు సంబంధిత అధికారులు పట్టించుకోవాలని వారు కోరారు. అదేవిదంగా మహా శివరాత్రి జాతర ఉంది కావున తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు వస్తారు కనుక మ్యూజియం ను పునరుద్దించి జాతర సందర్భంగా భక్తులకు అందుబాటులో తేవాలని మరియు పరిశుద్ధత పాటించాలని కోరడం జరిగింది.వినతి పత్రం అందజేసిన వారిలో కార్యవర్గ సభ్యుడు లకావత్ వెంకట్ నాయక్ ఉన్నారు.

## రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి
## జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి మరియన్న



దంతాలపల్లి,ఫిబ్రవరి.21 (సూర్యన్యూస్):రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి పొందాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు.శుక్రవారం దంతాలపల్లి మండలంలో సాగులో ఉన్న మామిడి, ఆయిల్ పామ్ తోటలను సందర్శించి మేలైన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు తెలిపారు. ప్రస్తుతం రాబోయే వేసవి కాలంలో మామిడి తోటల లో, ఆయిల్ పామ్ తోటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు, వేసవి కూరగాయలు సాగు,మామిడి తోటల్లో సస్య రక్షణ చర్యలు గురించి సూచనలు ఇచ్చారు.కార్యక్రమంలో బిందు సేద్య అధికారులు కిషోర్, ప్రసాద్, అశోక్, రైతులు పాల్గొన్నారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి
## సరోత్తమ్ రెడ్డి గెలుపు కోసం భాజపా ప్రచారం



పాలకుర్తి పిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్, నల్గొండ, ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకుర్తి మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధి, సాంఘీక సంక్షేమ పాఠశాల,జిల్లా పరిషత్ పాఠశాల లో అభ్యర్థి పులి సరోత్తమ రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి నిరంజన్ రెడ్డి,జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, పెనుగొండ సోమేశ్వర్,పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాతర ఏర్పాటను పరిశీలించిన
## దేవదాయ శాఖ ఏసి



పాలకుర్తి పిబ్రవరి 21 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 25 నుండి మార్చి ఒకటి వరకు జరిగే మహాశివరాత్రి జాతర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం దేవాలయ ధర్మదాయ శాఖ నల్లగొండ సహాయ కమిషనర్ కే భాస్కర్ పరిశీలించారు. ఆలయంలో ఏర్పాటుచేసిన క్యూ లైన్, చలువ పందిళ్లు, లడ్డు తయారీని పరిశీలించి పలు సూచనలు చేశారు.. జాతర ఏర్పాట్ల వివరాలను ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.